

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios

www corporatecommerce.in
CA. China Masthan T
94188 66666



సంపుటి : 24 | సంచిక : 99 | ది.15-6-2025 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## త్వరలో ఈబీసీ కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు : సీఎం రేవంత్ రెడ్డి

● సీఎం రేవంత్ రెడ్డి తో ఈబీసీ జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి భేటీ



**హైదరాబాద్,జూన్ 14 (వార్తాప్రభ) :** ఈబీసీ జాతీయ అధ్యక్షులు, అగ్రకులాల నిరుపేదల సంఘాల జేఏసీ చైర్మన్ వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తో జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో ఈబీసీ కమిషన్ ఏర్పాటు చేయాలని, ఈబీసీల అభివృద్ధికి మంత్రిత్వశాఖను ఏర్పాటుచేయాలని, ఈబీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అన్నిటినీ అగ్రవర్ణాలలోని నిరుపేదలకు వర్తింపజేయాలని రవీందర్ రెడ్డి తమ వినతిపత్రంలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన రేవంత్ రెడ్డి త్వరలో ఈ బీ సి కార్పొరేషన్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మామిడి రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

● రాష్ట్ర వ్యవసాయ, సహకార అనుబంధ రంగాల శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు



**చిత్తూరు,జూన్ 14 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవడానికి సబ్సిడీ రూపంలో 168 కోట్ల రూపాయలు చెల్లిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ అనుబంధ రంగాల శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. జిల్లాలో ఒక్కరోజు పర్యటనలో భాగంగా చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని గుడిపాల మండలంలో గొల్లమడుగు నందు మామిడికాయల నిల్వ ఉంచిన పండ్ల యూనిట్ ను, కంపెనీ నందు మామిడికాయ ప్రాసెస్ యూనిట్లను, మామిడికాయ జ్యూస్ ఎలా తయారవుతుందో పరిశీలించారు. అనంతరం పల్లూరు నందు మామిడి రైతులతో ముచ్చటించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రివర్యులు మాట్లాడుతూ రైతులను అన్ని విధాల ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఆలోచనతో మామిడి రైతులను ఆదుకోవడానికి ఈరోజు కంపెనీలతో చర్చించి ఒక ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. వివిధ కంపెనీలు 8 రూపాయలకే కేజీ మామిడి పండ్లు ధర నిర్ణయించడం జరిగిందని 4 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రైతులకు వారి వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

## అవినీతిని సహించేది లేదు...
# రుజువైతే చర్యలు తప్పవు

● ఆరోపణలు వస్తే తక్షణ విచారణ... 'జీరో కరెప్షన్ ఏపీ' లక్ష్యం ● 10 ముఖ్యమైన ప్రజా సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరించండి ● ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణపై సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి, జూన్ 14 (వార్తాప్రభ) :** ఏ శాఖలో, ఎక్కడ, ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదని... జీరో కరెప్షన్ దిశగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా దృష్టి పెట్టి విచారణ జరపాలని... అవినీతి రుజువైతే తక్షణం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి... వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై వ్యక్తమైన అభిప్రాయాలపై శనివారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైనట్టు ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైందని... అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని... సమస్యలు ఉన్న చోట సంతృప్తి పెంచేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. సంక్షేమం, ఉద్యోగాలకల్పన, రహదారులు వంటి 10 ముఖ్యమైన ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి...వాటి పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. వర్క్ ఫ్రమ్ హెూమ్, పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణతో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియజేయాలన్నారు. 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు, ఆగస్ట్ 15 కల్లా అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర కింద అందించాలని స్పష్టం చేశారు. మరోవైపు...వికలాంగులు, వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటికి తీసుకువెళ్లి అందించండ మరింత మెరుగ్గా జరిగేలా ఆలోచన చేయాలన్నారు. చౌకధరల దుకాణాలను పెంచడం, నగదు... లేదంటే కూపన్లు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలపై లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. అలాగే ఉచిత ఇసుక విధానం అమలులో...ఇసుక లేని చోట్ల సంతృప్తి, ఇసుక ఉన్న చోట అసంతృప్తి ఉండటంపై ప్రాంతాల వారీగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**ప్రజాభిప్రాయం ఇలా :**

**పింఛన్ల పింపిణీ :** అవినీతి లేదని 85 శాతం మంది, ఇంటిదగ్గరే ఇస్తున్నారని 87.8 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 83.9 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎస్‌డీఎస్ ఫీల్డ్ సర్వేలో లబ్ధిదారులను నేరుగా కలిసి ప్రశ్నించగా...పింఛన్ల పింపిణీలో అవినీతి లేదని 93.9 శాతం మంది, ఇంటిదగ్గరే ఇస్తున్నారని 93.3 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 73.3 శాతం మంది-పర్వాలేదు అని 23.1 శాతం మంది చెప్పారు.

**అన్న క్యాంటీన్లు :** పరిశుభ్రంగా ఉన్నాయని 80.5 శాతం, ఆహారం నాణ్యత బావుందని 79.3 శాతం, సమయపాలన పాటిస్తున్నారని 80.8 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా చెప్పారు.

**ఆస్పత్రి సేవలు :** క్వాలిటీ చెకప్‌పై 68.4 శాతం, రక్త పరీక్షలపై 55 శాతం, ఉచిత మందుల పంపిణీపై 65.5 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 71.3 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు.

**మున్సిపల్ సేవలు :** రోజూ చెత్త సేకరణపై 68.1 శాతం, 24 గంటల్లో చెత్త డంప్ తరలింపుపై 57 శాతం సంతృప్తి చెందారు.

**ఆలయాలు :** సౌకర్యాలకు సంబంధించి 68 శాతం దర్శనం బావుందని, 63.6 శాతం సౌకర్యాలు బావున్నాయని, 77.7 శాతం ప్రసాదం నాణ్యత బావున్నాయని భక్తులు చెప్పారు.

**ఏపీఎస్ఆర్టీసీ :** శుభ్రత, సీటింగ్ విషయంలో 53.4 శాతం, నీటి సౌకర్యం 45.2 శాతం, టాయిలెట్స్‌పై 56 శాతం, బస్సు సమయం-రూట్ వివరాలపై 61.5 శాతం, 69 శాతం మంది బస్సులు సమయానికి బయల్దేరుతున్నాయని, 69.7 శాతం సమయానికి చేరుకుంటున్నామని, 72.4 శాతం సిబ్బంది ప్రవర్తన బావుందని, 69.7 శాతం రక్షణ కలిగి ఉన్నాయని చెప్పారు.

**దీపం-2 :** ఎక్కువ డబ్బు వసూళ్లు చేయడం లేదని 62.8 శాతం చెప్పారు.

**రేషన్ :** నెలనెలా రేషన్ సరుకులు తీసుకుంటున్నామని 75.1 శాతం, నాణ్యత బావుందని 73.8 శాతం చెప్పారు.

**ఎరువులు :** లభ్యత ఉందని 60.9 శాతం మంది రైతులు చెప్పారు.

**విత్తనాలు :** సమయానికి విత్తనాల సరఫరా జరిగిందని 63 శాతం చెప్పారు.

**గంజా, డ్రగ్స్ :** తమ ప్రాంతంలో డ్రగ్స్ సంబంధిత సమస్య ఉందని 27.4 శాతం, పోలీసులు స్పందిస్తున్నారని 54.5 శాతం మంది చెప్పారు.

**మహిళలపై హింస :** పబ్లిక్ ప్రాంతాల్లో వేధింపులు ఉన్నాయని 27.8 శాతం, పోలీసుల స్పందన బావుందని 59.5 శాతం, పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని 56.3 శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు.

**రిజిస్ట్రేషన్ సేవలు :** స్లాట్ బుకింగ్ ప్రాసెస్‌పై 63.4 శాతం సంతృప్తి వ్యక్తం చేయగా, అవినీతి లేదని 62.3 శాతం మంది చెప్పారు.

**ఇసుక :** రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌పై 70.6 శాతం, లభ్యతపై 67.5 శాతం, ధర పైన 61.1 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు.

**రెవెన్యూ సేవలు :** ఎఫ్ లైన్‌పై ఎక్కువ డబ్బులు వసూళ్లు చేయడం లేదని 77.4 శాతం, పాస్‌బుక్ సర్వేలో ఎక్కువ మొత్తం తీసుకోలేదని 75.1 శాతం చెప్పారు.


**ఎలక్ట్రిసిటీ :** నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతోందని 61.6 శాతం చెప్పారు.

**పంచాయతీ సేవలు :** ఇంటింటికీ చెత్త సేకరణ జరుగుతోందని 56.7 శాతం చెప్పారు.

**ఎన్టీఆర్ వైద్య సేవ :** అడ్మిషన్లపై 86.2 శాతం, సేవలపై 81.3 శాతం, ఆరోగ్య మిత్ర సాయంపై 82.4 శాతం మంది సంతృప్తి వ్యక్త చేయగా... అవినీతి లేదని 78.5 శాతం అన్నారు.

## గద్దర్ ఫౌండేషన్‌కు రూ.3 కోట్లు మంజూరు....

గద్దర్ జయంతి వేడుకల్లో ఫౌండేషన్‌కు భాగస్వామ్యం



**హైదరాబాద్,జూన్ 14 (వార్తాప్రభ) :** ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆలోచనలు, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు గానూ గద్దర్ ఫౌండేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసింది. ఫౌండేషన్‌కు అవసరమైన నిధులు కేటాయిస్తామని గతంలో జరిగిన గద్దర్ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ఉద్యమం, సాంస్కృతిక రంగంపై తనదైన ముద్ర వేసిన గద్దర్ సేవ లకు గుర్తింపుగా ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారి కంగా జరుపుతోంది. ఇక ముందు గద్దర్ జయంతి వేడుకల కార్యక్రమాల నిర్వహణలోనూ గద్దర్ ఫౌండేషన్‌కు భాగస్వామ్యం కల్పిస్తూ మరో ఉత్తర్వును ప్రభుత్వం జారీ చేసింది.

## వైసీపీ విష ప్రచారం దుర్మార్గం

● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



**అమరావతి,జూన్ 14 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో అర్హులైన పిల్లలందరికీ తల్లికి వందనం ఇవ్వడం చరిత్ర సృష్టించిందని, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్నా సంక్షేమం పథకాలు చూసి ఓర్వలేక వైసీపీ సైకోలు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో కలకడలో ఉమ్మడి కుటుంబంలో ముగ్గురు తలులకు వారి 12 మంది పిల్లలకు తల్లికి వందనం డబ్బులు ఒకేసారి రూ 1,56 వేల అకౌంట్లో పడటంతో ఆ కుటుంబంలో తల్లులు సంతోషానికి అవధులు లేవని ఆయన తెలిపారు వైసీపీ హయాంలో పక్క రాష్ట్రాల పిల్లలను ఏపీలో చదివినట్టు చూపించారని ఆయన విమర్శించారు. తమ ప్రభుత్వం ఒకే నెలలో రెండు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసిన మంచి ప్రభుత్వం అని ఆయన కొనియాడారు. తల్లికి వందనం పై విమర్శలు చేసే నైతిక అర్హత వైసీపీకి లేదన్నారు. లోకేష్ విసిరిన సవాల్ ను స్వీకరించే దమ్ము, ధైర్యము వైసీపీ నేతల్లో ఒక్కరి కైనా ఉందా? అని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు రాష్ట్రంలో తల్లులు ఆనందంగా ఉండటం చూసి వైసిపికి చెందిన కొందరు సైకోలు తట్టుకోలేక కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని ఆయన విమర్శించారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన మాట లోకేష్ నిలబెట్టుకున్నారని ఆయన తెలిపారు. ఎంతమంది బిడ్డలు ఉన్నా తల్లికి వందనం ఇస్తామని నాడు హామీ ఇచ్చారు. నేడు తల్లికి వందనం పథకాన్ని ఇచ్చి తల్లుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామన్నారు. తల్లికి వందనం 11 పై అమలు చిన్నారులు ఆనందం గా ఉన్నారని ఆయన తెలిపారు వైసిపి ప్రభుత్వం హామీలకే పరిమితమైందని ఇచ్చిన హామీలు అమలు చేయకుండా గాలికి వదిలేసిందని ఆయన విమర్శించారు. విద్యాదీవెన అమ్మబడి ద్వారా చదువుతున్న పిల్లల భవిష్యత్తు గురించి ఏనాడైన జగన్ ఆలోచించారా ? అని ఆయన విమర్శించారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమం కింద 15వేలు ఇస్తుంటే వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారని ఆయన విమర్శించారు.

## విజయవాడల ప్రెస్ క్లబ్ పై ఇరు పక్షాలు కలసి మాట్లాడుకోవాలి

● త్వరలో ఇరుపక్షాలను పిలుస్తా

● సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి



**విజయవాడ,జూన్ 14 (వార్తాప్రభ) :** విజయవాడ ప్రెస్ క్లబ్ ను అందరి ప్రెస్ క్లబ్ గా మార్చేందుకు న్యాయపోరాటం చేస్తున్న విజయవాడ ప్రెస్ క్లబ్ సాధనా సమితి ఆధ్వర్యంలో సమాచార శాఖ మంత్రి పార్థ సారధిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ ప్రెస్ క్లబ్ విషయంపై ఇరుపక్షాల కూర్చోని మాట్లాడుకోవాలని అందుకు మేము ఇరుపక్ష లను పిలుస్తామని అన్నారు. జర్నలిస్టులందరు కలసి ఉండాలని అన్నారు జర్నలిస్టు సంక్షేమ కోసం తమ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు.ప్రెస్ క్లబ్ అందరిది అయితే విజయవాడ జర్నలిస్టులకు మేలు జరుగుతుందని, సమర్థమంతమైన నాయకత్వంలో జర్నలిస్టులకు భద్రత, సంక్షేమం ఏర్పడుతుందని విజయవాడ ప్రెస్ క్లబ్ సాధనా సమితి సభ్యులు మంత్రికి వివరించారు.అందుకు స్పందించిన మంత్రి ఇరుపక్షాలను పిలవాల్సిందిగా అడిషనల్ సెక్రెటరీ శ్రీమతి అనిత కు ఆదేశాలు జారి చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ప్రెస్ క్లబ్ సాధనా సమితి సభ్యులు వీర్ల శ్రీరామ్ యాదవ్,కూర్మ ప్రసాద్ బాబు,కే.నమ్మయ్య ,ఎ.వి.వి.శ్రీనివాసరావు, మండవెల్లి మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు 85 శాతం అమలు చేసాం

● ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ అందిస్తున్నాం ● ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం అందిస్తున్నాం ● అన్ని పథకాల కింద యావరేజ్ గా ప్రతి కుటుంబానికి రూ. 1,04,000 అందించాం ● కొలుసు పార్థసారథి, గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి







**విజయవాడ,జూన్ 14 (వార్తాప్రభ) :** ఏడాది కాలంలో సూపర్ సిక్స్ లో హామీలను 85 శాతం వరకు అమలు పూర్తి చేశామని గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. బందరు రోడ్డులో మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కూటమి సర్కార్ ఏడాది పాలనలో మాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ముందుకు తీసుకెళ్లుతున్నామన్నారు. గత ప్రభుత్వం వారసత్వంగా 10 లక్షల కోట్ల అప్పుల గంప మాకు అందించిందని, అయినా వెనక్కి తగ్గకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాలను మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు హామీ ఇచ్చిన ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు ఏడాది పాలనలో 85 శాతం అమలు చేసారన్నారు. ఇది మా ముఖ్యమంత్రి చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. విజన్ 2047 లక్ష్యానికి అనుగుణంగా మా ప్రభుత్వం 15 శాతం అభివృద్ధి లక్ష్యంతో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి ఇస్తామని చెప్పి ఒక్కరికి మాత్రమే అందించగా మా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. రేపు, ఎల్లుండి కూడా తల్లుల ఖాతాల్లో డబ్బులు పడతాయన్నారు. తల్లికి వందనం పథకం ఇంత పెద్ద ఎత్తున ఎవరూ అమలు చేయలేదన్నారు. అసెంబ్లీకి రాని వారు దేశం లో కేవలం ఆ పార్టీ లో మాత్రమే ఉన్నారన్నా రు. ఒక వేళ వచ్చినా వాళ్ల సొంత పనుల కోసం వస్తున్నారు తప్ప ప్రజల సమస్యలు పట్టవన్నారు. తల్లికి వందనం డబ్బులు రెండు వేలు మంత్రి నారా లోకేష్ జేబులో వేసుకుంటున్నారని అన్నారని దానికి లోకేష్ సవాల్ విసిరారని అందుకు సిద్ధమా అని అడిగారు. ఏడాదిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కింద రూ. 34 వేల కోట్లు అందించామన్నారు. ఆరోపించిన వారు పథకాల ఏమి ఇచ్చారో తెలుసుకోవాల న్నారు. గతంలో కంటే సంక్షేమ రంగానికి ఎక్కువగా నిధులు కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. అన్నదాత సుఖీభవ క్రింద రైతన్నకు ఈ నెలలోనే సాయం అందిస్తామన్నారు. గత ప్రభుత్వంలో యావరేజ్ గా ప్రతి కుటుంబానికి రూ. 30,000 అందించగా, మేము ప్రతి కుటుంబానికి సూపర్ సిక్స్ ద్వారా రూ. 1.04 లక్షల రూపాయలు అందించామన్నారు. గత ప్రభుత్వంలో పిల్లల భవిష్యత్ గురించి కనీసం ఆలోచించలేదన్నారు. మేము వారి భవిష్యత్ గురించి ఆలోచించి రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకువచ్చి ఉద్యోగాలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని దాని ద్వారా దాదాపు 8 లక్షల పైచిలుకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. గత ప్రభుత్వ పాలనలో మేనిఫెస్టో బైబిల్, ఖురాన్ అని, ప్రజలను గాలికి వదిలేచారని, వారి భవిష్యత్ గురించి ఆలోచించలేదన్నారు. తల్లికి వందనం, ఫీజ్ రియంబర్స్ మెంటు ఇస్తున్నామన్నారు. మేము పిల్లలును చదివించి వాళ్ళకు మంచి ఉద్యోగాలు ఇచ్చే లా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంత్రి నారా లోకేష్ చెప్పిన సూపర్ సిక్స్ పథకాలు అమలు అన్నీ అమలు చేస్తున్నామన్నారు. మేము సామాన్యులను ఎక్కడా కేసులు పెట్టి వేదించడం లేదన్నారు. గత ప్రభుత్వం అవగాహన రాహిత్యం తో ఈ పని చేసిందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలని దేవుడి నీ కోరుకుంటున్నామన్నారు.. ప్రభుత్వ సహకారంతో వారు చదువుకుని భయటకు వచ్చిన తరువాత వారికి ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు, అందుకు పెట్టుబడులు తెస్తున్నామన్నారు. అంతేకాకుండా వారికి నైపుణ్యాభివృద్ధి లో శిక్షణ అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులు వల్ల రాష్ట్రం నుండి పెట్టుబడిదారులు పొరుగు రాష్ట్రాలకు పారిపోయారన్నారు.. అందులో అశోక్ లైలాండ్, అమర్ రాజా లాంటి తదితర సంస్థలు ఉన్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. స్త్రీ శక్తి ద్వారా మహిళలకు అన్ని రంగాల్లో సమాన సదుపాయాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో తల్లికి వందనం లబ్ధిదారులైన తల్లులు, పిల్లలతో కలసి మంత్రి కేకు కట్ చేశారు.

## 1.440 గ్రాముల గంజాయి స్వాధీనం



**విస్సన్నపేట,జూన్ 14 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో 1.440 గ్రాముల గంజాయిని పోలీస్ రెవెన్యూ సారథ్యంలో పట్టుకోవడం జరిగింది. మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, సీఐ గిరిబాబు ఎస్ఐ రామకృష్ణ రెవెన్యూ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జ్ఞాపకార్థ కూడిక




**తిరువూరు,జూన్ 14 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు పెరుమాళ్ళ నిరంజన్ మాతృమూర్తి పాపమ్మ (మాజీ జెడ్పిటిసి సభ్యులు పెరుమాళ్ళ ఏసురత్నం సతీమణి) జ్ఞాపకార్థ కూడిక సందర్భంగా నివాళులు అర్పించిన APMPA జిల్లా ఉపాధ్యక్షులు 1TV రిపోర్టర్ ఎం. గోపి మరియు తిరువూరు నియోజకవర్గ TNTUC అధ్యక్షుడు తుమ్మలపల్లి వెంకట పుల్లారావు..

## భారీ అన్నదానం



**తిరువూరు,జూన్ 14 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణంలో ఘనంగా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కుమార్తె పుట్టినరోజు వేడుకలు జరిపిన టిడిపి నాయకులు, కార్యకర్తలు తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు-మాధవి దంపతుల ముద్దుల తనయ సాయి అక్షర పుట్టినరోజు సందర్భంగా తిరువూరు పట్టణంలో సర్వమత ప్రార్థనలు చేపించిన టిడిపి నాయకులు, కార్యకర్తలు సాయి అక్షర ఇలాంటి పుట్టినరోజులు నిండు నూరేళ్ళ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జరుపుకోవాలని కోరుతూ సర్వమత ప్రార్థనలు చేపించిన అనంతరం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తిరువూరు మున్సిపల్ చైర్ పర్సన్ కొలికపోగు నిర్మల, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, కౌన్సిలర్లు షేక్ అబ్దుల్ హుస్సేన్,నాళ్ల సురేంద్ర మూడు దుర్గారావు, కాకర్లమూడి సుందర్ కుమార్,తిరువూరు ప్రభుత్వ హాస్పిటల్ డైరెక్టర్ ఆకుల దుర్గాప్రసాద్ ఈ కార్యక్రమంలో మారేపల్లి వంశీ,పగిడిపల్లి కిరణ్, సింధు శ్రీను,ఎంద్రటి కిరణ్,తేళ్ళూరి సుధాకర్,మీనుగు శ్రీ-ను,భూమా సురేష్,షేక్ హన్ని,చిత్తలూరి పండు,చిత్తలూరి శశి,దూపకుంట్ల రామకృష్ణ, గురజాల రాజేష్, ఉదారపు మార్కండేశ్వర రావు,షేక్ మస్తాన్, షేక్ దుర్గా,కొత్తపల్లి ఆనంద్ స్వరూప్, ముత్యాల మధు, వాకధాని లక్ష్మీనారాయణ,రావిరాల దుర్గ, రాజవరపు శ్రీనివాసరావు,మామిడి శరత్

## ఐఐటీ ర్యాంకు సాధించిన చేనేత ముద్దుబిడ్డ లోకేందర్ సాయిరాం



**విస్సన్నపేట,జూన్ 14 (వార్తాప్రభ) :** స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న చేనేత( పద్మశాలి)సామాజిక వర్గానికి చెందిన పర్వతం పార్థసారథి కుమారుడు ఐఐటి నందు ర్యాంకు సాధించడంతో చేనేత సేవా సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ పి ఎస్ వి సత్యనారాయణ తమ ఆశీస్సులు అందించారు. 20 22 సంవత్సరంలో ఐఐటి తమ ద్వితీయ కుమార్తె వెంకట గాయత్రి సాధించడం జరిగిందని తమ కుటుంబంలోనే ఇద్దరు ఐఐటీ ర్యాంకు సాధించడం తమ చేనేత సామాజిక వర్గానికి గర్వకారణంగా ఉన్నది అన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలకు తల్లికి వందనం... గౌరీ ప్రసాద్ హర్షం



**పెడన,జూన్ 14 (వార్తాప్రభ) :** ప్రైవేట్ విద్యాసంస్థలలో చదివే విద్యార్థులకు కూడా తల్లికి వందనం పథకం వర్తింపచేసి అర్హత కలిగిన ప్రతి విద్యార్థి కి 13 వేలు ఇవ్వటం పట్ల ఏ పి ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కృష్ణ జిల్లా అధ్యక్షుడు ఏ గౌరీ ప్రసాద్ శుక్రవారం ఉక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సరిఅయిన సమయం పాఠశాలలు తెరిచే సమయంలో ఇవ్వటం మంచి నిర్ణయం అని,విద్యార్థులుపుస్తకం యూనిఫాం ఫీజుల కొరకు ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచే సారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమం !





**పెడన,జూన్ 14 (వార్తాప్రభ) :** పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో ప్రధాన కార్యదర్శి కే టి ఎన్ వి మురళీకృష్ణ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నేటితో 72 రోజులు విజయవంతంగా పూర్తి అయినవి అని వర్షాలు పడే వరకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి మార్చి నెలలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు డా. కొల్లూరి ఈ కార్యక్రమాన్ని గత తొమ్మిది సంవత్సరాలుగా కొంత మంది దాతల సహకారంతో నిర్విరామంగా కొనసాగిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ఇప్పటివరకు తొమ్మిది లక్షల ఖర్చు చేశామని డా. కొల్లూరి తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించి నిస్వార్థ సేవలను అందిస్తున్న పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కే టీ మురళీకృష్ణ ను అభినందిస్తూ 9 సంవత్సరములుగా ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ఆర్థిక సహకారాన్ని అందిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు డా. కొల్లూరి.

## లంకపల్లి బ్రాంచ్ కెనాల్ కు లిఫ్ట్ ఇరిగేషన్ పద్ధతిలో సాగునీరు విడుదల..

**- ప్రారంభించిన ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్.**





**ఘంటసాల/అవనిగడ్డ,జూన్ 14 (వార్తాప్రభ) :** గుండేరు డ్రైన్ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ పద్ధతిలో సాగునీటి సరఫరాను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించారు. శనివారం ఘంటసాల మండలం దాలిపర్రు రోడ్డులోని గుండేరు మేజర్ డ్రైనేజీ వద్ద ఉన్న ఎత్తిపోతల పథకం ద్వారా నాలుగు మోటార్లతో లంకపల్లి బ్రాంచ్ కాలువలోకి సాగునీరు ఎత్తిపోతల కార్యక్రమాన్ని ప్రారంభించారు. భీమనది ఛానల్ లంకపల్లి బ్రాంచ్ కాలువ ద్వారా ప్రవహిస్తున్న సాగునీటిలో పూలు జల్లి పూజలు చేశారు. భీమనది ఛానల్ చివరి ఆయకట్టులో ఉన్న చల్లపల్లి, ఘంటసాల మండలాల పరిధిలో ఉన్న దాలిపర్రు, యండకుదురు, పూషడం, మాజేరు, లంకపల్లి గ్రామాల్లో ఉన్న 3,500 ఎకరాలకు దాలిపర్రుకు ఇరువైపులా గుండేరు మేజర్ డ్రైనేజీ పక్కన ఏర్పాటు చేసిన రెండు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా యండకుదురు, లంకపల్లి బ్రాంచ్ కాలువల్లోకి గుండేరు నీటిని ఎత్తిపోసి సాగునీటిని అందిస్తున్నారు. ఈ సందర్భంగా అయినంపూడి డ్రైనేజీ గుండేరు మేజర్ డ్రైనేజీలో కలిసే ప్రాంతంలో సముద్రపు ఉప్పు నీరు అడ్డుకునేందుకు నిర్మాణం చేపట్టాలని రైతులు ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, ఘంటసాల డీసీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్, కోసూరు డీసీ వైస్ చైర్మన్, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పరిసే చలపతిరావు, పూషడం సర్పంచ్ అంకం మారుతీరావు, టీడీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు దిరిశం వెంకట్రావ్, నాయకులు వీరమాచినేని భవాని ప్రసాద్, మిక్కిలినేని మధు, కొమ్మారెడ్డి లీలాకృష్ణ, బండి పరాత్పరరావు, బోనం బాలరాజు, దోనేపూడి బుజ్జి, తుమ్మలగుంట గోపాలకృష్ణ, ఇరిగేషన్ శాఖ మచిలీపట్టణం సబ్ డివిజన్ డీఈఈ వింజరపు అపర్ణ, ఏఈఈ టీ.వీరాంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరం ఏర్పాటు శుభపరిణామం :డిఆర్వో వెంకట్రావు



**కాకినాడ,జూన్ 14 (వార్తాప్రభ) :** కాకినాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని రెవెన్యూ ఉద్యోగుల సౌకర్యార్థం డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు రెవెన్యూ అధికారులతో కలిసి ప్రారంభించారు. కాకినాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన సుమారు 450 మంది రెవెన్యూ ఉద్యోగులు వారి కుటుంబీకులు ఈ కంటి వైద్య శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి కంటి శస్త్ర చికిత్సలకు ప్రతిపాదించారు. ఈ సందర్భంగా డీఆర్వో వెంకటరావు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణలో అత్యంత కీలక పాత్ర పోషించే రెవెన్యూ ఉద్యోగుల సౌకర్యార్థం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం గొప్ప శుభ పరిణామం అని అన్నారు.నిత్యం సమయం లేకుండా ఉద్యోగ పరమైన బాధ్యతలను నిర్వర్తిస్తున్నప్పటికి వ్యక్తిగత ఆరోగ్యాన్ని ఎవరు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఆరోగ్యపరంగా మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే మరింత సమర్థవంతంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. రెవెన్యూ ఉద్యోగుల అవసరాను దృష్టిలో ఉంచుకుని ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన కాకినాడ రెవెన్యూ డివిజన్ అధికారిని, డా.అగర్వాల్ కంటి ఆసుపత్రి వైద్యులను ఈ సందర్భంగా డీఆర్వో వెంకటరావు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి డీబీఐ చైనులు, కాకినాడ రూరల్ మండలం తహాశీల్దారు, ఎస్ఎల్ఎన్ కూమారి,ఆర్డీవో కార్యాలయం సిబ్బంది కెఎస్వి.సుబ్బారావు, కృష్ణ,దుర్గా ప్రసాద్ , రమణ మూర్తి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ పుట్టినరోజు వేడుకలు

**● పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు**





**గుంటూరు,జూన్ 14 (వార్తాప్రభ) :** వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్, శ్రీకృష్ణ అకాడమీ ల వ్యవస్థాపకులు మరియు ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం, రాష్ట్ర కార్యదర్శి అయినా పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ జూన్ 15 న పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు కొనసాగినాయి. అన్నం పరబ్రహ్మ స్వరూపం, అలాంటి అన్నం దొరకని నిరుపేదలు ఎంతోమంది ఉన్నారు. అలాంటి వారికి ఒక పూటైనా భోజనం ఏర్పాటు చేయాలని తలంపుతో స్థానిక నాయుడుపేట లోని డంపింగ్ యార్డ్ లో నివసిస్తున్న నిరుపేదలకు మధ్యాహ్న భోజనం తో పాటు బియ్యం, పాత దుస్తులు మరియు పిల్లలకు స్నాక్స్ తో పాటు ఆట వస్తువులు ఇవ్వడం జరిగింది. ట్రస్ట్ చైర్మన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ మాట్లాడుతూ మా పూర్వీకులు తాత సర్దార్ పాశం వెంకటేశ్వరరావు యాదవ్, తండ్రి పాశం రవీంద్ర యాదవ్ చేసిన సేవలు కొనసాగించాలని తలంపుతో గత పది సంవత్సరముల గా పలు సేవా కార్యక్రమాలను మానవసేమాధవ సేవ కొనసాగిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా విద్యారంగం, వైద్య రంగం తో పాటు పేదలు నివసించే మారుమూల ప్రాంతాలకు వెళ్లి వారికి ఆహార సమకూర్చడం తో పాటు దుస్తులు, బియ్యం పిల్లలకు ఆట వస్తువులు, వాళ్లకు చదువుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను చెప్పి చదువుకోమని పేరేపించడం వంటి సేవ కార్యక్రమాలు ట్రస్టు తరపున జరుగుతున్నాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ వారి పుట్టినరోజు న పేదవారికి ఏదోరకంగా సహాయ పడగలరని కోరారు. అన్నదానం కోటి గోవుల దాన ఫలితంతో సమానమైనది. ఏది లోపించినా బ్రతకగలం. కానీ ఆహారం లోపిస్తే బ్రతకలేం. "దానాలన్నింటిలోకెల్లా అన్నదానం మిన్న" అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని పెద్దలు చెప్తారు. మనిషి ఆశకు అంతులేదు... అదుపు అంతకన్నా ఉండదు, ఎందుకంటే ఏది దానంగా ఇచ్చినా... ఎంత ఇచ్చినా కూడా ఇంకా ఇంకా కావాలనిపిస్తుంది. కానీ అన్నదానంలో మాత్రం దానం తీసుకున్నవారు ఇంక చాలు అని చెప్పి సంతృప్తిగా లేస్తారు. ఆకలిగొని ఉన్నవారికి అన్నదానం చేయలేకయినా అన్నం పెట్టే ఇంటినైనా చూపించమని పెద్దలు చెప్తారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాశం సర్దార్ అభినంద్ యాదవ్, కోనంకి మురళీకృష్ణ యాదవ్, బొడ్డుపల్లి కోటేశ్వరరావు, జీవన్ మరియు ట్రస్ట్ వాలంటరీస్ చంద్ర కిరణ్, చరణ్ రాజ్, దుర్గ ప్రవీణ్, రామకృష్ణ, భరత్, యశ్వంత్ పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

**గన్నవరం,జూన్ 14 (వార్తాప్రభ) :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో 33/11కేవీ కేసరపల్లి సబ్ స్టేషన్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును. రేపు జూన్ 15 ఆదివారం ఉదయం 07:30 గంటల నుంచి మధ్యాహ్నం 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు కేసరపల్లి మొత్తం ఏరియా, కేసరపల్లి హౌసింగ్ కాలనీ, ఎస్ ఎల్ వి విల్లాస్, అప్పారావుపేట, అజ్జంపూడి, బుద్ధవరం, బూతుమిల్లిపాడు, జక్కులనక్కలం హౌసింగ్ కాలనీ, వి.ఎన్.పురం కాలనీ, ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గృహ వినియోదారులు, వ్యాపార వినియోగదారులు, పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

## మున్సిపల్ కార్మికులు నిరసన



**తిరువూరు,జూన్ 14 (వార్తాప్రభ) :** తల్లికి వందనం అర్హులు లిస్టులో మున్సిపల్ కార్మికుల పిల్లల పేర్లు లేకపోవడంతో కార్మికులు మస్టర్ల పాయింట్లు దగ్గర నిరసన తెలిపారు. ఈసందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బలగాని వెంకటేశ్వరావు మాట్లాడుతూ తల్లికి వందనం జాబి తాలో అర్హులు లిస్టులో మున్సిపల్ కార్మికుల పిల్లల పేర్లు లేకపోవడం చాలా బాధాకరమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారాంలోకి వచ్చే ముందు వచ్చేది కార్మిక సంక్షేమ ప్రభుత్వమని గొప్పలు చెప్పి వచ్చిన త తరువాత ఆకార్మికులకే తీవ్ర అన్యాయం చేస్తుందని ఆరోపించారు. ప్రతి రోజు ఎవరో చేయలేని పనులు మున్సిపల్ కార్మికులు చేస్తుంటే వారికి సంక్షేమ పథకాలు నిలుపుదల చేయడం చాలా బాధాకరమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయా లని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా రేపటి నుంచి ఆందోళన చేపడుతా మని ఆయన ప్రభుత్వాన్నీ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ నాయకులు నాగరాజు, సురేష్, రమణ, రవి, విజయమ్మ, తాటి వెంకటేశ్వరావు, కృష్ణవేణి మరియు కార్మికులు పాల్గొన్నారు.

## సమాజ సేవకు ముందు వరుసలో బాలాజీ చారిటబుల్ ట్రస్టు

**-కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి సుబ్రహ్మణ్యం**





**కాకినాడ, జూన్ 14 (వార్తాప్రభ) :** నిరుపేదలకు, వృద్ధులకు సమాజంలో సేవలు చేయడం యజ్ఞం వంటిదని కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరు సుబ్రహ్మణ్యం తెలిపారు. కాకినాడ శివారు రామేశ్వరంలో ప్రముఖ న్యాయవాది గునిపే బాలాజీ చైర్మన్ గా, గునిపే హేమలత ఆర్గనైజింగ్ ట్రస్టీగా బాలాజీ చారిటబుల్ ట్రస్టును అయన జన్మదిన వేడుక సందర్భంగా సంస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాకినాడ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గునిపే విజయ సత్యానంద్ ఆధ్వర్యంలో రెవ.గునిపే విజయ్ రాజు, స్థానిక పాస్టర్లు పాల్గొని ట్రస్టును ప్రారంభించి సేవలు వృద్ధి చేయాలన్నారు. రాబోయే ఏడాదికి చేసే సేవా కార్యక్రమానికి ఏలూరు సుబ్రహ్మణ్యం తనవంతు 10 వేలు,ఆచార్య జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పి వి జి ప్రసాద్ 3వేలు, వైసీపీ నాయకులు రాయుడు ఆనంద్ 3వేలు,విజయ్ దర్పణ దంత వైద్యులు డాక్టర్ అజయ్ కుమార్ 2వేలు,విరాళం అందిస్తున్నట్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి సుబ్రహ్మణ్యం ప్రకటించారు. ఈ కార్యక్రమం స్థానిక నాయకులు డాక్టర్ బి. అజయ్ కుమార్, పి.రాజీ కాకినాడ రూరల్ పెద్దాపురం సాంఘిక సంక్షేమ శాఖ వెల్ఫేర్ ఆఫీసర్ మేకల సత్యానందం,జనసేన నాయకులు పాంద్రంకి రాజు,వడ్డి శ్రీనివాస్,కొల్లా బత్తుల శ్రీను,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారిన నిబంధనలు మారలేదు




**విస్సన్నపేట,జూన్ 14 (వార్తాప్రభ) :** నాటి వైసిపి ప్రభుత్వంలో కరెం టు బిల్లు నెలకు 300 యూనిట్లు వస్తుందని 75 శాతం హాజరు ఉండాలని టాక్సీ, ట్రాక్టర్ 4 వీలర్స్ వాహనాలు ఉన్నందున అమ్మ ఒడి పథకాన్ని అర్హత లేదని చెప్పటంతో నిరాశతో నాటి వైసిపి ప్రభుత్వం లో ఉన్న తల్లితండ్రులు ఉన్న విషయం సర్వత్రా తెలిసిందే. విద్యుత్ బిల్లు నాలుగు చక్రాల వాహనాల సాకుతో ఆనాడు రేషన్ కార్డులు రద్దు చేయ డంతో గత ఎన్నికలలో టిడిపికి వారందరూ ఓటు వేయడం జరిగిం ది. వాహనాలు అమ్ముకున్న వారికి ప్రస్తుత ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు విడుదల కాకపోవడంతో ఎంతమంది చదువుకునే విద్యార్థులు ఉన్న వారికి తల్లికి వందనం కార్యక్రమ సొమ్ము పొందే అవకాశం లేకుండా పోయిందని నిరుత్సాహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వండి




**కంకిపాడు,జూన్ 14 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు లోని శ్రీలక్ష్మి హాస్పిటల్స్ నందు ప్రపంచ రక్త దాన దినోత్సవ సందర్భంగా లైన్స్ క్లబ్ మరియు శ్రీలక్ష్మి హాస్పిటల్ అధినేత గాజులు శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ముప్పా రాజా, మరియు కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా లైన్స్ క్లబ్ గవర్నర్ శేషగిరి మాట్లాడుతూ ప్రమాదంలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వండని పిలుపునిచ్చారు. డాక్టర్ గాజులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో సుమారు 50 మంది రక్తదానం చేసి 50 యూనిట్ల రక్తాన్ని ఇచ్చారన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేసి ప్రశంసా పత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, శివరామకృష్ణ, బండి జ్యోతి, బండి నాంచారయ్య, జనసేన ప్రతినిధులు పి శేఖర్, సతీష్, భాష తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పన లక్ష్యంగా సింగరేణి చేయూత!!

- నిరుద్యోగ యువతకు సి.ఎస్.ఆర్. ద్వారా సహకారం
- వోల్వో డంపర్ ఆపరేటర్ శిక్షణతో ఉద్యోగం, ఉపాధి
- ఆర్జీవన్ ఎస్ఓ టూ జిఎం గోపాల్ సింగ్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)**ఉపాధి కల్పన లక్ష్యంగా సింగరేణి చేయూత అందిస్తున్నట్లు ఆర్జీవన్ ఎస్ఓ టూ జిఎం గోపాల్ సింగ్ తెలిపారు. ఈ మేరకు శనివారం టిటిసి ప్రాంగణంలో వోల్వో డంపర్ ఆపరేటర్ శిక్షణ పూర్తి చేసుకున్న 47 మంది ఉత్తీర్ణులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఓ టూ జిఎం మాట్లాడుతూ...... సింగరేణి సంస్థ నిరుద్యోగ యువతకు సి.ఎస్.ఆర్. ద్వారా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. వోల్వో డంపర్ ఆపరేటర్ శిక్షణతో ఉపాధి ఉద్యోగ అవకాశాలు పుష్కలమని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి రవీందర్ రెడ్డి, టిటిసి ఎస్ఈ అశోక్ కుమార్, వోల్వో డంపర్ కంపెనీ ట్రైనింగ్ మేనేజర్ హరిబాబు, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ నాగుల వేణు, రాంబాబు, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి రాష్ట్ర నాయకులు అద్వానీ సూర్యారావు జన్మదిన వేడుకలు...

### శుభాకాంక్షలు తెలియజేసిన పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, పలువురు సీనియర్ నేతలు...



**కూకట్ పల్లి, జూన్ 14(వార్తాప్రభ):**కూకట్ పల్లి కి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అద్వానీ సూర్యరావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ముందుగా కూకట్ పల్లి లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగిన పుట్టినరోజు వేడుకల సందర్భంగా కూకట్పల్లికి చెందిన పలువురు సీనియర్ నాయకులు శాలువా కప్పి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అద్వానీ సూర్యారావు పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు పుస్తకాలు, మామిడి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అద్వానీ సూర్యారావును శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాయినేని సూర్యప్రకాశ్రావు, మాధవరం కాంతారావు,వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఆకుల వెంకటస్వామి,ఏంజాల పద్మయ్య, పాపారావు,భూపాల్ రెడ్డి, నాగరాజు,శ్రీనివాస్ గౌడ్,నర్సింగ్, శంకర్ రెడ్డి, తదితరులు సూర్యరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# రజబ్ అలీ భవన్లో ఎమ్మెల్యే కూనంనేని జన్మదిన వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, తెలంగాణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు జన్మదిన వేడుకలను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రజబ్ అలీ భవన్లో ఘనంగా నిర్వహించారు సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కుమారి హనుమంతరావు జక్కుల రాములు సిపిఐ మండల సహాయ కార్యదర్శి పొదిల శ్రీనివాసరావు ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ రైతు సంఘం అధ్యక్షులు కార్యదర్శి మదన్ సింగ్ తాళ్లూరి ధర్మరావు ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డు కేశవరావు ఆటో యూనియన్ అధ్యక్షులు వీర్ల దుర్గాప్రసాద్ మాజీ ఎంపీటీసీ ముక్కెర మురళి మూడు గణేష్ ఏఐటీయూసీ ఆర్గనైజర్ సెక్రెటరీ మేకల వెంకటేష్ సిపిఐ నాయకులు బండి రమేష్ శ్రీను లావుడియా గోపి కుమారి కృష్ణ దండు నాగేశ్వరరావు గడ్డం రాజేందర్ నాగ మల్లేష్ వెంకన్న రవి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# నిత్యజీవితంలో యోగా భాగం కావాలి!!

- యోగాతో సంపూర్ణ ఆరోగ్యం
- గుండె జబ్బుల ప్రమాదాలను తగ్గిస్తుంది
- ప్రశాంతమైన నిద్రను అందిస్తుంది
- యోగా శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలి
- ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత
- డిఎంఎస్ అధ్యక్షురాలు రాఖీ సమంత





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)** సమాజంలో నిరంతరం పెరుగుతున్న ఒత్తిళ్లు అధిగమించి ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి యోగాసనాలు ప్రతి ఒక్కరికీ ఎంతగానో ఉపకరిస్తాయని ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత అన్నారు. ఈ మేరకు శనివారం రామగుండంలోని ఎన్టీపీసీ (నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్) జ్యోతి కమ్యూనిటీ హాల్లో జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముందు ఆరు రోజుల యోగా శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ శిబిరంలో యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం వంటి అంశాలపై శిక్షణ ఇస్తారని తెలిపారు. యోగా, వ్యాయామాల ప్రాముఖ్యతను వివరించారు ముఖ్య అతిథులు. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంత జీవన శైలిని పొందవచ్చని అన్నారు. బరువు నియంత్రణ, రక్తపోటును తగ్గిస్తుంది, యోగా ఒత్తిడిని తగ్గిస్తుంది, యోగా రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది, జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది, శ్వాసకోశ సమస్యలను మెరుగుపరుస్తుంది,వెన్ను నొప్పిని తగ్గిస్తుంది, నొప్పి నివారిణి, నిద్రను మెరుగుపరుస్తుంది అని తెలిపారు. విజయ్ కుమార్ యోగా శిక్షకుడిగా ఆరు రోజులు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ శిబిరంలో ఎన్టిపిసి జనరల్ మేనేజర్లు, డిఎంఎస్ సభ్యులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రక్తం పంచిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్!!

- రక్తదానం చేయండి...ప్రాణ దాతలుగా నిలవండి
- రక్తదానం వెలకట్టలేని గొప్ప సమాజ సేవ
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రక్తం పంచారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేసి పలువురికి ఆదర్శనీయంగా నిలిచారు. రక్తదానం చేసిన అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ..... రక్తదానం చేయండి ప్రాణ దాతలుగా నిలవండి అని పిలుపునిచ్చారు. రక్తదానం అనేది ఒక గొప్ప సామాజిక సేవ, ఇది అవసరమైన వారికి ప్రాణాలను కాపాడుతుంది అని అన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర అనారోగ్య పరిస్థితుల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులను, రక్త హీనత కారణంగా ఇబ్బందులకు గురువుతున్న ప్రజల అవసరాలను దష్టిలో పెట్టుకొని, వారికి రక్తాన్ని అందించాలనే లక్ష్యంతో రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఆర్ఎంవో డాక్టర్ రాజు, ఇతర డాక్టర్లు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు, రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించండి

### బిజెపి శ్రేణులు డిమాండ్




**శేరిలింగంపల్లి,జూన్ 14 (వార్తాప్రభ)** : శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ డివిజన్,శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్, బంధంకొమ్ము వరకు కలిపే కనెక్టివిటీ రోడ్ పనులు త్వరగా పూర్తి చేయాలనీ బీజేపీ నాయకులు అన్నారు.రోడ్డు పనుల కోసం 2018 లో శంకుస్థాపన చేసి దాదాపు 7 సంవత్సరాలు కావొస్తున్న పనులు ప్రారంభించక పోవడం వల్ల ప్రజలు రోజు నరకయాతన చూస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చుట్టుప్రక్కల కాలనీ వాసులు తెలియజేసిన నేపథ్యంలో రోడ్ పనులు తక్షణమే ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి అధ్యక్షతన,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు,బీజేపీ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు రోడ్ 15/07/2018 లో 4 కోట్ల మంజూరు అయ్యి శంకుస్థాపన చేశారనీ గుర్తుచేస్తూ దాదాపు 7 సంవత్సరాలు కావొస్తున్న పనులు ప్రారంభించడం చేతగాని ఎమ్మెల్యే అని ఎద్దేవా చేశారు,గతంలో పంచాయతీ ఉన్న సమయంలోనే ముంబై – నాగపూర్ హైవే కొరకు 150 ఫీట్ రేడియల్ రోడ్ ప్రపోజల్ ఉన్న రహదారి అని, అసలు బిహెచ్ఎల్ నుండి వయా శ్రీదేవి థియేటర్,అమీన్ పూర్ బంధం కొమ్ము వరకు జీహెచ్ఎంసీ 45 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇవికాక గత ప్రభుత్వంలో టి యూ ఎఫ్ డీసీ ద్వారా 17 కోట్లు, ఎస్ ఢీ ఎఫ్ ద్వారా 7 కోట్ల నిధులు, మంజూరు అవ్వగా పటాన్ చెరువు ఎమ్మెల్యే మాత్రం అమీన్ పూర్ మున్సిపాలిటీ లో పనులు చేయించుకుంటున్నారన్నారనీ,కానీ మన దగ్గర 2 కిలోమీటర్ల రోడ్ పనులు మాత్రం ప్రారంభం కాలేదన్నారు.ప్రతి రోజూ కొన్ని వేల సంఖ్యలో వాహనాలు,చుట్టూ ప్రక్కల దాదాపు 100 కాలనీల ప్రజలు తిరిగే ప్రాంతం కావడం వల్ల ప్రజలు ప్రతి రోజూ నరకం చూస్తున్నారని,ఇది ప్రభుత్వాల చేతకాని తనమా,ప్రజలు అధికారం ఇచ్చిన ఎమ్మెల్యే చేతగాని తనమా లేకా అధికారుల నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు,ఎమ్మెల్యే ఏమో అభివృద్ధి కోసం పార్టీలు మారతారని,అప్పటి నుండి ఇప్పటి దాకా అభివృద్ధి కోసం అన్ని పార్టీలు మారారు కానీ అభివృద్ధి పనులు మాత్రం ముందుకు వెళ్లడం లేదని ఆరోపించారు,తక్షణమే రోడ్ పనులు ప్రారంభించి త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,లేని పక్షంలో రోడ్ పనులు ప్రారంభించే వరకు ప్రజల తరపున రాస్తారోకోలు ధర్నాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు,మన ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రఘునందన్ రావు గలతో మాట్లాడి వారితో కలసి పర్యటించి వీలైనంత త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రవీందర్ రావు, రాఘవేందర్ రావు,నాగులు గౌడ్, కూర్ణ శ్రీశైలం,వి.శ్రీనివాస్ రెడ్డి, జీ.రామ్ రెడ్డి,జీ.రాధాకృష్ణ యాదవ్,ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్,బి. మహేష్ యాదవ్, మాణిక్ రావు,ఆంజనేయులు, నరేందర్ రెడ్డి,మన్నే దత్తు,కృష్ణ కాంత్ నారాయణ రెడ్డి,డాక్టర్ వంశీ,సింధూ రెడ్డి,గుండె గణేష్ ముదిరాజ్,చారి,జితేందర్,రాజుశెట్టి,పద్మ,వినయ ,స్రవంతి,వెంకటేష్, చంద్రసమౌళి, విద్యా నగర్,సురక్ష ఎన్ క్లేవ్ రాజేందర్ రెడ్డి నగర్,పద్మజ నగర్ కాలనీ,వేమన రెడ్డి కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇమంది ఉదయ్ కుమార్ జన్మదిన వేడుక..





**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** టీయూడబ్ల్యూజే ( ఐజేయు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి ఇమంది ఉదయ్ కుమార్ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని సూర్య ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాల నుంచి యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులు తరలివచ్చి ఇమంది ఉదయ్ కుమార్ ను ఘనంగా సన్మానించారు జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఉదయ్ కుమార్ రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజా సేవకు సైతం శ్రీకారం చుట్టిన ఉదయ్ కుమార్ ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని . కుటుంబ సభ్యులు, జర్నలిస్టులందరి సమక్షంలో ఉదయ్ కుమార్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే ఐ జే యు జాతీయ కౌన్సిల్ సభ్యులు దుద్దుకూరు రామారావు, ఐజేయు జిల్లా కార్యవర్గం మరియు యూనియన్ సభ్యులు ఇతర జర్నలిస్టులు, టీయూడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ వారి సభ్యులు సీనియర్ పాత్రికేయులు లోగాని శ్రీనివాస్ అన్ని మండలాల నుంచి సీనియర్ పాత్రికేయులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సైతం ఆత్మీయ విందుకు హాజరై ఉదయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. మరియు వివిధ జర్నలిస్ట్ సంఘాల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# "రెగ్యులర్ లైఫ్"లో హిందీ భాష ప్రముఖం!!

- పని సమయంలో భాష వినియోగంతో తోడ్పాటు
- హిందీ నేర్చుకోవడానికి వివిధ పద్ధతులు అవలంబించండి
- ఎన్టీపీసీ అధికారి బిజోయ్ కుమార్ సిక్దార్






**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)** "రెగ్యులర్ లైఫ్"లో జాతీయ భాష అయిన హిందీ భాష ప్రముఖం అని ఎన్టీపీసీ అధికారి బిజోయ్ కుమార్ సిక్దార్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఎన్టిపిసి కార్యాలయంలో హిందీ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజోయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగులకు, అధికారులకు, కార్మికులకు మధ్య పని సమయంలో భాష వినియోగంతో తోడ్పాటు లభిస్తుంది అని అన్నారు. హిందీ నేర్చుకోవడానికి వివిధ పద్ధతులు అవలంబించండి అని సూచించారు. కార్పొరేట్ కమ్యూనికేషన్ ఎగ్జిక్యూటివ్ రూపాలీ రంజన్ ఆధ్వర్యంలో చేపట్టిన వర్క్ షాప్ లో పలువురు అధికారులు మాట్లాడుతూ.... హిందీ భాషా ప్రావీణ్యం, సంభాషణ నైపుణ్యాలు, హిందీ సాహిత్యాన్ని అర్థం చేసుకోవడం వంటివి వర్క్షాప్ యొక్క లక్ష్యం అని తెలిపారు. అనంతరం హిందీ భాష నేర్చుకోవడానికి ఉపయోగపడే పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి అధికారులు ప్రవీణ్ కే చౌదరి, జితేంద్ర కుమార్, ఆదేశ్ కుమార్ పాండే తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రజా నిరసనలో పాల్గొన్న బోయిన మహేష్ యాదవ్




**శేరిలింగంపల్లి,జూన్ 14 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లోని శ్రీదేవి థియేటర్ నుండి అమీన్పూర్ బంధంకొమ్ము వరకు కలిపే కనెక్టివిటీ రోడ్ 2018 లో శంకుస్థాపన చేసి దాదాపు 7 సంవత్సరాలు కావొస్తున్న పనులు ప్రారంభించక పోవడం వల్ల రోజు ప్రజలు నరకయాతన చూస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చుట్టుప్రక్కల కాలనీ వాసులు తెలియజేసిన నేపథ్యంలో రోడ్ పనులు తక్షణమే ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి అధ్యక్షతన,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు,బీజేపీ నాయకులతో కలిసి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నిజాంపేట్ జూన్ 14 (వార్తాప్రభ)** : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ కాకతీయ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా గండిమైసమ్మ – బాచుపల్లి ప్రధాన రహదారిలో డాక్టర్ రెడ్డీస్ వద్ద సిగ్నల్ ఏర్పాటుచేయాలని, అదే విధంగా కాలనీలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా సీసీ రోడ్డు పనులు, పార్కులను అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోజు రోజుకు వెలుస్తున్న కొత్త కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పరుస్తున్నామని, రానున్న రోజుల్లో కాకతీయ నగర్ కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ ప్రశాంత్, మేనేజర్ పవన్, డీఈ వసంత, మేనేజర్ జై రాజ్, శానిటేషన్ ఇంచార్జ్ సుకృత రెడ్డి, విద్యుత్ ఏఈ శశిదర్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు పైడి మాధవి, బాలాజీ నాయక్, పెద్దిరెడ్డి సుజాత, బొర్రా దేవి చందు ముదిరాజ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, నాయకులు సాంబ శివ రెడ్డి, స్వామి, వైయస్ , ప్రవీణ్, అనిల్, సతీష్ రెడ్డి, ప్రదీప్, బొబ్బ శ్రీనూ, బిక్షపతి, మేకల మధుసూదన్, దుసకంటి వెంకటేష్, విద్య సాగర్, జలగం చంద్రయ్య, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, కాకతీయ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్, ఉపాధ్యక్షుకు రాజేంద్ర, ప్రధాన కార్యదర్శి వినోద్, కోశాధికారి దశరథ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## పవర్ లో ఉన్న బాబు పార్టీకి చేయాల్సిన రిపేర్ల జాబితా

అధికారం చేతిలో లేనప్పుడు చేయలేని ఎన్నో పనులని పవర్ లో ఉన్న వేళలో చేయొచ్చు. అందరూ ఈ విషయాన్ని నమ్ముతారు. కానీ.. అదేం సిత్రమో కానీ చంద్రబాబు విషయంలో మాత్రం అదెప్పటికి జరగదన్న విమర్శ తరచూ వినిపిస్తూ ఉంటుంది. అధికారంలో ఉన్నప్పుడు పాలన మీద తప్పించి తమ చేతికి అధికార పగ్గాలు రావటానికి కారణమైన క్యాడర్ ను చంద్రబాబు పట్టించుకోరని చెబుతారు.అదే సమయంలో పవర్ పోయిన తర్వాత.. పార్టీ.. క్యాడర్ మాత్రమే ఆయనకు తోడుగా నిలుస్తారు. వేళ్ల మీద లెక్కించే నేతలు తప్పించి.. చంద్రబాబు వెంట ఉండేవారు కనిపించరు. కానీ.. క్యాడర్ మాత్రం అలా కాదు. చంద్రబాబు అధికారంలో ఉన్నా లేకున్నా.. ఆయన తమను పట్టించుకున్నా.. పట్టించుకోకున్నా ఆయన ఫాలోవర్లుగా ఉండేందుకు ఆసక్తి చూపుతారు. తెలుగు రాష్ట్రాల్లో మరే రాజకీయ పార్టీ అధినేతకు లేని బలంగా దీన్ని చెప్పాలి. అలాంటి బలాన్ని అంతకంతకూ పెంచుకోవాలే తప్పించి.. తగ్గించుకోకూడదు. కానీ.. చంద్రబాబు మాత్రం అదే తప్పును తరచూ చేస్తారు.వైసీపీ హయాంలో ఆయనకు ఎదురైన ప్రతికూల పరిస్థితులు.. పార్టీ నేతలకు మించి క్యాడర్ తనకు అండగా నిలవటాన్ని గుర్తించిన చంద్రబాబు.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వం కొలువు తీరి ఏడాది పూర్తైంది. మరి.. చంద్రబాబు చెప్పినట్లే చేతల్లో చూపించారా? అంటే లేదనే చెప్పాలి. కేసులు.. వేధింపులు.. ఇబ్బందులు.. ఆర్థిక నష్టాల్ని ఎదుర్కొని చంద్రబాబుకు అండగా నిలిచిన లక్షలాది మందికి ప్రత్యేకంగా సాయం చేయాల్సిన అవసరం లేకున్నా.. అవసరమైన వారికి సైతం అధికార అండ దొరకని వైనం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.ప్రభుత్వం కొలువు తీరి ఏడాది అవుతున్న వేళ.. ఈ అంశాలపై చంద్రబాబు ఫోకస్ చేయాలన్న వాదన బలంగా వినిపిస్తోంది. ప్రభుత్వాన్ని ఎలా సెట్ చేయాలో.. పార్టీని.. పార్టీ క్యాడర్ కు సంబంధించిన ఇష్యూల్ని సైతం వెంటనే సెట్ చేయాల్సిన అవసరం ఉందంటున్నారు. ఏడాది పాలన పూర్తైన వేళ.. తనను నమ్ముకున్న క్యాడర్ తో పాటు.. ఆయనకు డైహార్ట్ ఫాలోవర్ల విషయంలో చంద్రబాబు ఏం చేస్తే బాగుంటుందన్నది చూస్తే..– నియోజకవర్గాల వారీగా క్యాడర్ ను బలోపేతం చేయకపోవటం.. ఫాలోవర్ల ఇబ్బందుల్ని పట్టించుకోని ఎమ్మెల్యేలకు షాక్ ట్రీట్ మెంట్ తక్షణం ఇవ్వాలి.– నియోజకవర్గాల వారీగా పార్టీకి విధేయులుగా ఉండి కేసుల్ని ఎదుర్కొని మరీ పార్టీకి అండగా నిలిచిన వారికి వస్తున్న కష్టాలు ఏంటి? వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు? ఈ విషయంలో ఎమ్మెల్యేలు చేస్తున్న తప్పుల్ని వెంటనే సరిదిద్దాలి.– వైసీపీ పాలనలో అక్రమ కేసులు.. వేధింపులు.. అరాచకాలకు ఎదురొడ్డి ఆర్థికంగా దెబ్బతిన్నోళ్లు ఎందరో. అలాంటోళ్లకు గుర్తింపు దక్కేలా నామినేటెడ్ పదవుల్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. కొందరు తమకు ఎలాంటి పదవులు వద్దని అనుకుంటారు.అలాంటి వారు తమకు తగిన గుర్తింపు దక్కితే అదే పదివేలుగా భావిస్తారు. ఇలాంటి వారిని నాయకత్వం గుర్తిస్తే అదే పది వేలుగా భావిస్తారు. ఎలాంటి సాయాన్ని కోరుకోరు. ఇలాంటి వారిని గుర్తించటం.. వారితో భేటీ కావటం.. వారి సలహాల్ని.. సూచనల్ని తీసుకోవాల్సి ఉంటుంది. సొంత పార్టీ ఎమ్మెల్యేలు తమను పట్టించుకోకపోవటం.. తమ పనుల విషయంలో వారు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యం క్యాడర్ ను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. ఇలాంటి వారికి తక్షణమే చెక్ వేసేలా.. తగిన హెచ్చరికల్ని జారీ చేయాల్సిన అవసరం ఉంది. ఎన్నికల వేళలో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి..వారి అనుచరులకే ప్రభుత్వంలో ప్రాధాన్యత దక్కుతోంది. అంతేకానీ.. ఏళ్ల తరబడి పార్టీని నమ్ముకున్న వారిని పట్టించుకోని దుస్థితి. పలువురు మంత్రులు.. పెద్ద ఎత్తున ఎమ్మెల్యేలు పార్టీ క్యాడర్ కు.. నేతలకు అందుబాటులో ఉంటం లేదు. ఇదంతా ఒక ఎత్తు. ఏదైనా పని కోసం వస్తే.. నిర్మోహమాటంగా డబ్బులు అడగటం.. అదేమంటే ఎన్నికల్లో పెట్టిన ఖర్చు ఎలా పూడ్చుకోవాలన్న మాటలకు వాయు వేగంతో చెక్ పెట్టాల్సిందే. టీడీపీ వారికి పని చేస్తే తమకు డబ్బులు రావన్న కారణంగా కొందరు ఎమ్మెల్యేలు.. వారు అడిగిన పనులు చేయని పరిస్థితి. ఇలాంటి వాటిని సరి చేయాల్సిన అవసరం చంద్రబాబు మీద ఉంది. తొలిసారి ఎన్నికల్లో గెలిచిన వారికి సైతం మంత్రి పదవుల్ని చంద్రబాబు కేటాయిస్తే.. వారు మరింత బాధ్యతగా పని చేసి.. పార్టీని బలోపేతం చేయాలి. కానీ.. వారిలో ఎక్కువ మంది పార్టీని..పార్టీ క్యాడర్ ను పట్టించుకోని పరిస్థితి. పార్టీ క్యాడర్ మధ్య వచ్చే విభేదాలు.. ఆధిపత్య పోరును ఎప్పటికప్పుడు గమనిస్తూ.. వారిని కంట్రోల్ చేసే వ్యవస్థను వేగంగా ఏర్పాటు చేయాల్సిన అసరం ఉంది.

# నెలవంక-పసి పిల్లలు




ఇంటిలోని పిల్లలు
అందరికి ఇష్టులు
నెలవంక వెలుగులు
దాని అసలు సొగసులు
బాలల చిరు నవ్వులు
విరబూసిన పువ్వులు
ఇంటిల్లిపాదుకవే
కాంతులీను దివ్వెలు
చుక్కలతో నెలవంక
చేయునోయి!స్నేహము
రాత్రుల్లో వస్తూ
ముడివేయును బంధము
నెలవంక వెలస్తే
అందరికీ ఇష్టము

అది మెల్లమెల్లగా
కదిలితే అందము
చిరుగాలి సోకినా
నెలవంక పొడిచినా
అత్యంత సుందరం
ఎనలేని సంబరం
పసి పిల్లల చూపులు
నెలవంక సొబగులు
పరికింపగ శ్రేష్టము
జగతిలో కీలకము

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,సెల్:9966414580

# పోటుమెరక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా సత్సంగం కార్యక్రమాలు







**విజయవాడ పశ్చిమ జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పోటుమెరక లోని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆషాడంలో గ్రామ దేవతలకు సారె సమర్పించాలని మహిళలకు సూచించారు. జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ,టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక సహాయంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోటుమెరక జలార్తమ్మ కాలనీ ఎస్టీ కాలనీలో నిర్మాణమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో రెండవ శనివారాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన సంకీర్తన, సత్సంగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ హిందూ ధర్మంలో స్త్రీల పాత్ర ప్రాముఖ్యమైనదని ఆదిపరాశక్తిగా లక్ష్మీదేవిగా సరస్వతి దేవిగా కనకదుర్గమ్మ తల్లిగా మనం కొలుస్తామని అదేవిధంగా గ్రామ రక్షకులుగా గ్రామ దేవతలుగా మనం స్త్రీదేవతలను కొలుస్తామని ఆషాడంలో గ్రామదేవతలకు సారి సమర్పించాలని. హిందూ ధర్మాన్ని సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటంలో స్త్రీల పాత్ర ప్రముఖమైనదన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని పూజించటం వల్ల సకల శుభాలు కలుగుతాయి అన్నారు. అర్చకులు కట్ట మహేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొల్లిమంత వీరరాఘవయ్య సుజాత కుమార్తె భాను ప్రియాంక గార్లు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పరియోజన ప్రముఖ్ పడమట వెంకటేశ్వరరావు, పేరం కోటేశ్వరరావు,రేపల్లె చెంచయ్య , బొల్లిముంత సుందర రామిరెడ్డి, కాగితాల వెంకట పున్నమ్మ, ,శ్రీకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజోలు గ్రామంలో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో వైభవంగా సామూహిక హారతులు







**చెరుకుపల్లి మండలం జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బాపట్ల జిల్లా రేపల్లె సబ్ డివిజన్ చెరుకుపల్లి మండలం రాజోలు గ్రామములో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానములో శనివారం వైభవంగా సామూహిక హారతి కార్యక్రమం మండల కన్వీనర్ జిల్లా దేవాలయాల ప్రముఖ పొన్నపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా జిల్లా ధర్మ ప్రచారకులు హేమ శంకర్ జిల్లా పరియోజన ప్రముఖ గారైన పడమట వెంకటేశ్వరరావు , హాజరైయ్యారు. సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటి వరకు మన జిల్లాలో టీడీపీ ఆర్థిక నిధులతో మన ఎస్ఎస్ఎఫ్ వారి ఆధ్వర్యంలో 20 దేవాలయాల్లో నిర్మించడం అయినది రాబోయే రోజుల్లో కూడా మరిన్ని దేవాలయాలు నిర్మించడానికి అవకాశం ఉన్నదని తెలియపరిచారు . పడమట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో పరియోజన సమావేశాలు నిర్వహించాలని అలాగే సబ్ డివిజన్ లలలో మండల స్థాయిలో కుల పెద్దల సమావేశాలు ఏర్పాటు చేయడానికి తగులు సూచన చేశారు. హేమ శంకర మాట్లాడుతూ మతమార్పిడిల గురించి మతము మారితే జరిగే దుష్ప్రమాణాలను తెలియపరుస్తూ కుటుంబాలలో గ్రామాలలో నష్టాలు గురించి వివరించారు. కాబట్టి గ్రామ జట్టు సభ్యులు ద్వారా మతమార్పిడులను అరికట్టటానికి తగు సూచనలను చేశారు. అనంతరము సామూహిక కార్యక్రమం నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో మండల భజన ప్రముఖు ప్రధానోపాధ్యాయులు మరదాప కోటేశ్వరరావు , గ్రామ పెద్దలైన వై మధు, మండల కమిటీ సభ్యులైన వై సత్యనారాయణ, అలాగే గ్రామ కమిటీ సభ్యులు వెంకట రాఘవేంద్ర రావు, బాబు రాజేంద్ర , మహిళా కమిటీ సభ్యులైన మాతృమూర్తులు కృష్ణకుమారి, శ్రీలత , గాయత్రి, శ్రీ లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు వచ్చినవారు అందరికీ తీర్థప్రసాదాలు ఏర్పాటు చేశారని రేపల్లె సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ చింతల మురళీ కృష్ణ తెలిపారు.

# కేబుల్, ఇంటర్నెట్ లేదా ఇతర వైర్లు, ప్రజల భద్రతకు ప్రమాదకరంగా ఉండే పరిస్థితి కనిపిస్తే, వాటిని వెంటనే తొలగించండి

***అవసరంలేని, వాడని వైర్లను క్రమబద్ధీకరించి, ఒక వారం రోజుల్లోగా తొలగించాలని ఆదేశాలు***



**విజయవాడ పశ్చిమ జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర పౌరుల భద్రతను ప్రాధాన్యంగా తీసుకుంటూ, నగర సుందరీకరణలో భాగంగా అవసరం లేని వాడని కేబుల్ ఇంటర్నెట్ లేదా ఇతర వైర్లు ప్రజల భద్రతకు ప్రమాదకరంగా ఉండే పరిస్థితి కనిపిస్తే వెంటనే తొలగించాలని ఆదేశాలు ఇచ్చారు. నగర పరిధిలో ఎక్కడైనా వేలాడుతూ ఉన్న కేబుల్, ఇంటర్నెట్ లేదా ఇతర వైర్లు, ప్రజల భద్రతకు ప్రమాదకరంగా ఉండే పరిస్థితి కనిపిస్తే, వాటిని వెంటనే తొలగించి, అందంగా ఉండేలా పునర్నిర్మించుకోవాలని ఆదేశించారు. అవసరంలేని, వాడని వైర్లను క్రమబద్ధీకరించి, ఒక వారం రోజుల్లోగా తొలగించాలని, ఈ నిబంధనకు అమలు చేయకపోతే, వారం తర్వాత నగరపాలక సంస్థ అధికారులు స్వయంగా రంగంలోకి దిగి, తగిన చర్యలు తీసుకుంటారని అన్నారు. పౌరులు, కేబుల్ ఆపరేటర్లు అందరూ ఈ విషయాన్ని గమనించి, సమర్థవంతంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నగర సుందరీకరణలో భాగస్వాములు కావాలని కోరారు.

# ఘనంగా నందం వివేకవర్ధిని తృతీయ వర్ధంతి.



**మచిలీపట్నం జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రముఖ కథ ,నవల రచయిత, విలేఖరి నందం రామారావు సతీమణి తృతీయ వర్ధంతిని 10వ డివిజన్ సుకర్లాబాదు లో ఉన్న స్నేహాలయ వృద్ధాశ్రమంలో కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. మూడు సంవత్సరాల క్రితం నందం వివేకవర్ధిని అనారోగ్యంతో విజయవాడలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ గుండెపోటుతో జూన్ 14, 2022 లో మృతి చెందారు. ప్రతి సంవత్సరం లాగానే శనివారం ఆమె వర్ధంతిని వృద్ధులు, మానసిక వికలాంగులు ,మహిళల మధ్య జరిపి పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. స్నేహాలయంలోని పాస్టర్లు వివేకవర్ధిని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక దైవ ప్రార్ధనలు చేశారు.ఈ కార్యక్రమంలో నందం రామారావుతో పాటు ఆయన కుమారుడు దూరదర్శన్ చీఫ్ కెమెరామెన్ నందం శ్రీనివాస్, కుమారి పద్మవతి తో పాటు పలువురు విలేకరులు బత్తుల రామకృష్ణ, అంబటి శేషుబాబు, షేక్ షరీఫ్, మురాల సుబ్రమణ్యం, కంచర్ల కృష్ణ ప్రసాద్, భట్ట పైడేశ్వరరావు, కాగిత శ్యామ్ కుమార్, సిస్టర్ ప్రశాంతి, సౌమ్య, అరుణ్ తదితరులు పాల్గొన్నారు. కాగా గతంలో స్నేహాలయం అమెరికన్ హాస్పిటల్ రూపంలో అనేక మందికి వైద్య సేవలు అందించారు. ప్రసూతి డెలివరీలు కూడా నిర్వహించేవారు. ప్రస్తుతం స్నేహాలయం ఆర్థిక ఇబ్బందులతో వైద్య సదుపాయం అందించలేక పోతుంది. అయినా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఆగలేదు . మానసిక వికలాంగులకు ,మహిళలకు, వృద్ధులకు సేవ చేయడమే లక్ష్యంగా వృద్ధులకు ,మానసిక వికలాంగులకు దాదాపు 45 మంది పోషణ చూసుకుంటుంది. ఆ వృద్ధాశ్రమం పరిస్థితి తెలుసుకున్న విలేకరులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా కలెక్టర్ త్వరలో వృద్ధాశ్రమం పర్యవేక్షించి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు.

# వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో యోగ తరగతులు



**మచిలీపట్నం జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**యోగ సాధన తో ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని బచ్చుపేట వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయ కార్యనిర్వహణాధికారి సమ్మెట ఆంజనేయస్వామి అన్నారు. యోగాంధ్ర కార్యక్రమం లో భాగంగా బచ్చుపేట వేంకటేశ్వర స్వామి వారి దేవాలయం ఆవరణలో శనివారం యోగ శిక్షణ తరగతులు నిర్వహించారు. యోగా మాస్టర్ లు ముదిగొండ శాస్త్రి, జి స్వర్ణ లత లు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం చేయించారు.ఈ కార్యక్రమం లో ముక్తేవి రవికాంత్, లోగిశెట్టి వెంకటస్వామి, చిట్టి కుమారి, మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఎవి గోపాలరావు, అయ్యప్ప పాల్గొన్నారు.యోగా మాస్టర్ స్వర్ణ లత ను సమ్మెట ఆంజనేయస్వామి, కెవిల్ ఎన్ ఆచార్యులు,చిట్టి కుమారి లు సత్కరించారు.

# 14 వ,ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా వి టి పి ఎస్ లో రక్త దానం

***ట్రక్కర్స్ ప్రాజెక్టు మేనేజర్ వి వి సాంబశివరావు కి ఘన సత్కారం***



**విజయవాడ పశ్చిమ జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రపంచ 14 వ, రక్త దాతల దినోత్సవం సందర్భముగా విజయవాడ రూరల్ ప్రాంతంలోని వి టి పి ఎస్ లో శనివారం రక్త దాన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి టి పి ఎస్ సీఈఓ శివరమంజనేయులు, డిస్ట్రిక్ట్ అడ్డిస్నల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్. జూపూడి ఉషా రాణి, డాక్టర్ రంజిత, సిపిఎం.డాక్టర్ శాంసన్, గవర్నమెంట్ బ్లడ్ బ్యాంక్, కే డి ఎల్ ఓ ఏ (కృష్ణ డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్) స్వచ్ఛంద సంస్థ ప్రతినిధుల వి టి పి ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.రక్త దాతల దినోత్సవం పురస్కరించుకొని కే డి ఎల్ ఓ ఏ ( కృష్ణ డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్) ట్రకర్స్ ప్రాజెక్టు మేనేజర్ వి వి సాంబశివ రావు ని ఘనంగా సత్కరించి మెమొంటో తో అవార్డు అందించి అభినందించారు. విధి నిర్వహణలో భాగంగా సాంబశివరావు అనేక రక్త దాన కార్యక్రమాలు, మెడికల్ క్యాంపు లు నిర్వహించారు. గత నాలుగు సంవత్సరాలుగా కలెక్టర్ అవార్డ్స్, సేవరత్న అవార్డ్స్ తీసుకోవటం జరిగింది.ఆయన అంకిత భావాన్ని గుర్తించిన జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా తమ సహచరుడు సేవారత్న అవార్డులు అందుకోవడం పట్ల సహచర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ కాళీకృష్ణ భగవాన్ ఆశ్రమంలో నిర్విరామంగా భక్తి భజనలు

**వందలాది మందికి అన్న ప్రసాదాలు పంపిణీ**





**విజయవాడ పశ్చిమ జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలోని శ్రీ కాళీ కృష్ణ భగవాన్ ఆశ్రమం లో శనివారం ఉదయం నుండి రాత్రి వరకు 12 గంటల పాటుగా నిర్విరామంగా భక్తి భజనా కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాసరావు స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లోశ్రీ సీతామహాలక్ష్మి జైజగన్మాత శ్రీ సీతామహాలక్ష్మి సమేత రాజయోగిఅవతారశ్రీశ్రీశ్రీ నిమ్మల వేంకట సుబ్బారావుసిద్ధి సద్గురు మహారాజాయ నమో నమఃఓం నమోకాళీకృష్ణ భగవాన్శ్రీ సీతామహాలక్ష్మీఅమ్మగారిఆరాధన కార్యక్రమంలో భాగంగా శనివారంఉదయం 6.00 గంటల నుండి రాత్రి 6.00 గంట ల వరకుపూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తి గీతాలు, భజనలు శ్రీ కాళీకృష్ణ భగవాన్ ఆశ్రమం పరిసర ప్రాంతాల్లో మార్మోగాయి. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.

**ఎన్డీఏ కార్యాలయంలో కూటమి నేతలతో కలిసి........**

# ఎల్.ఓ.సీ అందజేసిన ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్



**విజయవాడ పశ్చిమ జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్.ఓ.సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను శనివారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. 34 వ డివిజన్ ఖుద్దుస్ నగర్ కు చెందిన అమర్లపూడి అరుణ కుమారి గర్భసంచి సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. తనకి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలుపగా ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 1 లక్ష 80 వేల ఎల్ ఓ.సీ వారి కుటుంబ సభ్యులకు అందించారు. అదేవిధంగా కొత్తపేటకు చెందిన టీ వెంకట రమణ ( 63) లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 3 లక్షల 50 వేల ఎల్.ఓ.సీ అందించారు.త్వరితగతిన ఎల్.ఓ.సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్, ఎన్డీఏ కూటమి నేతలు కొప్పుల గంగాధర్, పత్తి నాగేశ్వరావు, రుద్రపాటి వెంకటేష్, బొడ్డు నాగలక్ష్మి,సారిపల్లి రాధాకృష్ణ, నాగోతి రామారావు, బొల్లేపల్లి కోటేశ్వరరావు,ధనేకుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం నుండి (హైదరాబాద్)బీదర్ వెళ్లే ఎక్స్ప్రెస్ రైలునకు భోగీల సంఖ్య పెంచాలి.

**భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ )**

**మచిలీపట్నం జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం నుండి ఇతర సుదూర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులుసంఖ్య రోజు రోజుకి పెరుగుతుందని, మచిలీపట్నం నుండి హైదరాబాదు వెళ్లే ఎక్స్ప్రెస్ రైలులో తగ్గించినజనరల్ బోగీల సంఖ్య వెంటనే పెంచాలని సిపిఎం పార్టీ మచిలీపట్నం నగర కార్యదర్శి బూరసుబ్రహ్మణ్యం రైల్వే అధికారులను డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో మచిలీపట్నం రైల్వే స్టేషన్ స్టేషన్ మాస్టారునకు హైదరాబాదు ఎక్స్ప్రెస్ నకు బోగీల సంఖ్య పెంచాలని కోరుతూ వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మచిలీపట్నం నుండిహైదరాబాదు వెళ్లే ట్రైన్ నెంబర్ 12 749 /12750 ఎక్స్ప్రెస్ నకు ముందు భాగంలో రెండు వెనుక భాగంలో రెండు గతంలో జనరల్ బోగీలు ఉండేవని అలాగే మహిళల కొరకు ఒకటి వికలాంగుల కొరకు



ఒక భోగి చొప్పున ఉండేవి. కాలక్రమమైన పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల ఇబ్బంది లేకుండా జనరల్ బోగీలు పెంపు చేయవలసింది పోయి తగ్గించడం దురదృష్టకరమని, గతంలో వలె నాలుగు జనరల్ బోగిలను ప్రస్తుతం రెండుగా తగ్గించడం వలన నిరుపేద ప్రయాణికులు, గర్భిణీ మహిళలు, చిన్నపిల్లలు వృద్ధులు, అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉన్నదని కావున మచిలీపట్నం నుండి హైదరాబాదు వెళ్లే ఎక్స్ప్రెస్ రైలునకు జనరల్ బోగీల సంఖ్య వెంటనే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మచిలీపట్నం రైల్వే స్టేషన్ నందు ఒక ప్లాట్ఫారం నుంచి మరొక ప్లాట్ఫారం వెళ్లే సందర్భంలో వృద్ధులు, పిల్లలుమరి ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి ఎస్కలేటరు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మచిలీపట్నం నుండి సికింద్రాబాద్ కు ఉదయం వేళలో మరొక ట్రైన్ నడపాలని ఆయన రైల్వే అధికారులను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొడాలి శర్మ, నగర కమిటీ సభ్యులు సిహెచ్. జయ రావు, టి చంద్రపాల్, రావి వెంకట్రావు, డి సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణాలు కాపాడండి..

**కలెక్టర్ లక్ష్మీశ పిలుపు**

**రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదానశిబిరం**




**ఇబ్రహీంపట్నం,జూన్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి):**సాటి మనిషికి అందించే సాయం ఏదైనా గొప్పదే. అదే ఓ నిండు ప్రాణాన్ని కాపాడే సాయం అయితే దాని విలువ మరింత పెరుగుతుంది. రక్తదానం కూడా అలాంటి సాయమే అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కొండపల్లిలోని బీపీసీఎల్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డా. వెలగా జోషి ఆధ్వర్యంలో జరిగిన ఈ రక్తదాన శిబిరానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం అనేకమంది రోగులకు నూతన జీవితాన్ని ప్రసాదిస్తుందని అభిప్రాయపడ్డారు. దీనివల్ల మనకు ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఆయన అన్నారు. ఈరోజు ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆయన అభినందించారు. రక్తం ఇవ్వండి ఆశ కల్పించండి అనే అంశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన పిలుపునకు స్పందించి ఎన్టీఆర్ జిల్లాలో సొసైటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రక్తం ఇచ్చి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడండి అని కలెక్టర్ పిలుపునిచ్చారు. రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ వెలగా జోషి మాట్లాడుతూ అత్యవసర సమయంలో అవసరమైన రక్తం లభించక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని.. మనిషి విలువైన ప్రాణాన్ని కాపాడటానికి తమవంతు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిపిసిఎల్ నుంచి ఆదిత్య కుమార్ వర్మ, వనము లోహిత్, వేణుగోపాల్ స్వరాజ్, రామ్ టేకే హాజరయ్యారు. రెడ్ క్రాస్ సొసైటీ తరఫున చిట్టిబాబు, డాక్టర్ మదన్ హాజరయ్యారు ..ఈ శిబిరంలో 24 మంది బీపీసీఎల్ సిబ్బంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మొక్కనాటారు.

## అన్ని దానాలలో రక్తదానం గొప్పది



**ఇబ్రహీంపట్నం, జూన్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి):** అన్ని దానాల్లో కెల్లా రక్తదానం మిన్న అని అడిషనల్ డీఎం అండ్ హెచ్ వో డాక్టర్ జె.ఉషారాణి అన్నారు. స్థానిక ఎన్టీటీపీఎస్ సమావేశ మందిరంలో జాతీయ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ కంట్రోల్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న వ్యక్తి ప్రాణం కాపాడేందుకు రక్తదానం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని చెప్పారు. 18 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల్లోపు ఉన్నవారందరూ రక్తదానం చేయవచ్చన్నారు. ఎన్టీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ శివ రామాంజనేయులు, బ్లడ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రంజిత మాట్లాడారు. కార్యక్రమానికి డిప్యూటీ సెక్రటరీ పి.శ్రీదేవి సంధానకర్తగా వ్యవహరించారు. అందరితో ప్రపంచ రక్తదాన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రక్తదాన శిబిరంలో 40 మంది ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు రక్తదానం చేశారు. ఎక్కువసార్లు రక్తదానం చేసిన వారికి ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఇంజనీర్లు, యూనియన్, అసోసియేషన్ల ప్రతినిధులు, ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలపై రెవెన్యూ కొరడా

**కోడూరు, 14 (వార్త ప్రభ) :**కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను, ఒక జెసిబి ను స్వాధీనం చేసుకున్నట్లు ఇంచార్జ్ తాసిల్దార్ జలగం సౌజన్య కిరణ్మయి తెలిపారు. 3 ట్రాక్టర్ల, జెసిబికి 19,000 రూపాయల జరిమానాను విధించినట్లు ఆమె తెలిపారు. కోడూరు మండల వ్యాప్తంగా అనుమతి లేకుండా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెండోసారి కూడా మట్టిని తరలిస్తూ ఉంటే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## నాలుగో రోజుకు చేరిన చిట్టినగర్ నగరాల శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**భక్తులతో పోటెత్తిన శ్రీవారి ఆలయం**







**విజయవాడ పశ్చిమ జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చిట్టినగర్ లో వేంచేసివున్న శ్రీ పద్మావతి గోదాదేవి గరుడాచల స్థిత శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల 14 వ చతుర్దశ బ్రహ్మోత్సవాల్లో భాగంగ 4 వ రోజు తదియ శనివారము ఉదయం నిత్యహోమము, బలిహారణములు, మహశాంతి హోమము నిర్వహించారు. అనంతరము స్వామివారికి శ్రీ పుష్పయాగములో భాగంగ ఆలయ కమిటీవారు దేవస్థానం అర్చకులచే 11 రకాల పుష్పాలను ఏర్పాటుచేసి వేద పండితులచే పుష్పయాగము నిర్వహించారు. భక్తులు ఆలయానికి పోటెత్తారు. స్వామివారికి వివిధ రకాల పుష్పాలను సమర్పించారు. స్వామివారికి కనులవిందుగా పుష్ప అలంకరణతో దర్శనమిచ్చారు. ముఖ్య అతిధులుగా విశ్రాంత డి సి పి తంగిరాల హరికృష్ణ , బత్తుల అప్పారావు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సహాయ కార్యదర్శి, శ్రీమతి కే లక్ష్మీ భవాని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సహాయ కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ నగరాల కుల సాధికారిక కన్వీనర్ మరుపిళ్ల తిరుమలేష్ కుటుంబసమేతముగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం దేవస్థానము కమిటీ ప్రధానకార్యదర్శి డాక్టర్ మరుపిళ్ల హనుమంతరావు, ఉపాధ్యక్షులు మరుపిళ్ల సత్యనారాయణ, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (అడ్వకేట్), కార్యవర్గసభ్యులు బంక హనుమంతరావు, మజ్జి శ్రీనివాసరావు, పిళ్ళా విజయకుమార్ అతిథులకు శాలువా కప్పి, స్వామివారి మెమోంటో ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగరాల కుల పెద్దలు రాంపిళ్ల శ్రీనివాసరావు (మాస్టార్), మరుపిళ్ల తాతారావు, మాకిన సత్యనారాయణ, పణుకు రమేష్ బాబు, ముదిలి వసంత్ కుమార్ మరియు రాంపిళ్ల వాసు పాల్గొన్నారు. సాయంత్రం గరుడవాహనము పై స్వామివారి నగరోత్సవం చిట్టినగర్ నుండి కొత్తపేట శ్రీ నగరాల సీతారామస్వామి వారి దేవస్థానం వరకు మహిళలతో కోలాటకం, మేళతాలలతో వేలాదిమంది భక్తులతో దేవస్థానం కమిటివారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు.

## యోగా లయలతో పులకించిన కొండపల్లి ఖిల్లా

- ప్రకృతి రమణీయం.. ఆసనాలు కమనీయం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సారధ్యంలో అద్భుతంగా సాగిన యోగాంధ్ర






**ఇబ్రహీంపట్నం జూన్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి):**చారిత్రక, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచిన కొండపల్లి ఖిల్లాపై ప్రకృతి రమణీయత మధ్య యోగా సాధకుల థిల్లానా అద్భుతంగా సాగింది. యోగాసనాల శ్వాస లయలతో కొండపల్లి ఖిల్లా పులకించింది. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సారథ్యంలో శనివారం కొండపల్లి కోటపై ప్రత్యేక యోగాసనాల అభ్యసన కార్యక్రమం విజయవంతమైంది. కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఏపీఎన్జీజీవో అధ్యక్షులు ఎ.విద్యాసాగర్.. వందలాది స్థానికులు, ఉద్యోగులతో కలిసి యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా మే 21 నుంచి పండగలా ప్రతి గ్రామం, పట్టణంలో యోగ సాధన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. పర్యాటక ప్రాంతాల్లోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే గాంధీ హిల్, పవిత్ర సంగమం, హరిత బెరం పార్కులో కార్యక్రమాలు నిర్వహించామని, శనివారం హరిత శోభకు, చారిత్రక ఔన్నత్యానికి నిలువుటద్దంగా ఉన్న కొండపల్లి ఖిల్లాపై యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. మన చారిత్ర వారసత్వ సంపద అయిన యోగా నేడు విశ్వవ్యాప్తమైందని, బీపీ, మధుమేహం, హార్మోన్ల అసమతుల్యం వంటి జీవనశైలి అనారోగ్య సమస్యలను ఎదుర్కొనేందుకు యోగా రామబాణం అని పేర్కొన్నారు.ప్రధాని, ముఖ్యమంత్రి దార్శనికత అయిన వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలను చేరుకోవడంలో భాగంగా ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి యోగాసనాలు పునాది వేస్తాయని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలు నిరాంటంకంగా జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ యోగాసనాల ఆచరణకు రోజులో కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు. ప్రపంచానికి మన దేశం ఇచ్చిన గొప్ప కానుక యోగా అని, ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఉన్న కొండపల్లి ఖిల్లాపై జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ అన్నారు.కార్యక్రమంలో ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రంగారావు, బి.జానకి, వి. సుబ్బారెడ్డి, ఎస్వీవీ రామ్ ప్రసాద్, బి.తులసి రత్నం, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ డీవీ రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు డి ఎస్ ఎన్ రెడ్డి, వివి ప్రసాద్, పి.రమేష్ సివిఆర్ ప్రసాద్, సిటీ కార్యవర్గ సభ్యులు సీహెచ్ నాగభూషణ, ఎన్జీవో నేతలు వి.శాంతిశ్రీ, మురళి, సరస్వతి, భారతీ ప్రసాద్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నీట్ లో తెలుగోళ్లు దుమ్ము లేపేశారు

**న్యూఢిల్లీ,** దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నీట్ యూజీ 2025 పరీక్ష ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్టీఏ) అధికారులు ఈ ఫలితాలను అధికారికంగా ప్రకటించారు.వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 4వ తేదీన నీట్ యూజీ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇటీవల ప్రాథమిక కీ ని విడుదల చేసి, అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం ఎన్టీఏ తుది ఫలితాలను వెల్లడించింది. అభ్యర్థులు తమ స్కోర్ కార్డులను ఈమెయిల్ ద్వారా లేదా తమ వ్యక్తిగత లాగిన్ వివరాలతో అప్లికేషన్ నంబర్ను ఎంటర్ చేసి చూసుకోవచ్చని ఎన్టీఏ సూచించింది.ఈసారి ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. తెలంగాణ నుంచి ఏకంగా 41,584 మంది విద్యార్థులు నీట్లో అర్హత సాధించగా, ఆంధ్రప్రదేశ్ నుంచి 36,776 మంది ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణకు చెందిన కాకర్ల జీవన్ సాయికుమార్ జాతీయ స్థాయిలో 18వ ర్యాంకును కైవసం చేసుకోగా, షణ్ముఖ నిషాంత్ 37వ ర్యాంకు, మంగరి వరుణ్ 46వ ర్యాంకు, యంద్రపాటి షణ్ముఖ్ 48వ ర్యాంకు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ నుంచి దర్బా కార్తీక్రామ్ 19వ ర్యాంకు, కొడవటి మోహిత్ శ్రీరామ్ 56వ ర్యాంకు సాధించి ప్రతిభ కనబరిచారు.

## అప్పన్న సేవలో ప్రముఖులు

**సింహాచలం, జూన్ 14(వార్తా ప్రభ ప్రతినిధి)**శనివారం విశాఖనగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఎంఎల్ సి మంతెన సూర్య నారాయణ రాజు,ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ మారీ టైన్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య స్వామివారిని దర్శించు కున్నారు వీరికి ప్రోటోకాల్ సహాయకార్య నిర్వహణాధి కారి నక్కన ఆనందకుమార్ ఆలయ ద్వజస్తంభం వద్ద స్వాగతం పలికి నాదస్వర వేద మంత్రాలతో ఆలయం లోనికి తీసుకువెళ్లే ముందుగా కప్పస్తంభము ఆలింగనము తదుపరి బేడా మండపము ప్రదక్షణ తదుపరి స్వామివారి దర్శనము అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వ చనము అనంతరము ప్రోటో కాల్ సహాయ కార్యనిర్వహణ అధికారి స్వామివారి పటము ప్రసాదాలను బహుకరించారు

## అంగరంగ వైభముగా స్వామి వారి నిత్య కల్యాణం

**సింహాచలం, జూన్ 14(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింప జేశారు

## మిట్టపాలెం గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని



**కనిగిరి జూన్ 14 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం మిట్టపాలెం గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం జూన్ 13వ తేదీ నుండి 15 తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కళ్యాణ మహోత్సవంలో మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్ శ్రీమతి రమణమ్మ దంపతుల సారాధ్యంలో సీతారాముల వారి కళ్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం చైర్మన్ కొమ్మినేని ఆదినారాయణ, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని కళ్యాణం నిర్వహిస్తున్న పాములపాటి మాధవ ప్రసాద్ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రం వైస్ ప్రెసిడెంట్ తాళ్ల వెంకటసుబ్బయ్య, మిట్టపాలెం సీతారాముల దేవస్థానం అధ్యక్షులు చలువాది తిరుపతయ్య,కొమ్మినేని వెంకటరావు, దార పనేని రాజేంద్రప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణ మోహన్ ,పాములపాటి లక్ష్మీనరసయ్య, ఆర్ కే పల్లి మాజీ సర్పంచ్ చావా సుబ్బయ్య, కోయిలంపాడు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు బాలకేశవరెడ్డి, తదితర గ్రామస్తులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించి తరించారు.

## ఘనంగా మేకర్స్ స్పేస్ ల్యాబ్ ప్రారంభం





**విజయవాడ పశ్చిమజూన్ 14 వార్తా ప్రభ ప్రతినిధి** విజయవాడ వన్ టౌన్లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్అండ్ టెక్నాలజీ (అటానమస్)లో జూన్ మేకర్స్ స్పేస్ ల్యాబ్ను ఘనంగా ప్రారంభించారు.ఈ ల్యాబ్ విద్యార్థుల ఆవిష్కరణలకు, ప్రాజెక్టులకు మరియు రియల్ టైం ప్రాక్టికల్ లెర్నింగ్కి కేంద్రబిందువుగా ఉపయోగపడనుంది.ఈ కార్యక్రమానికి ఆచార్య నాగార్జున యూనివర్శిటీ మాజీ వైస్ చాన్సర్ ప్రొఫెసర్ డాక్టర్ కె. వియన్నారావు, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "ఇది నూతన ఆవిష్కరణలవేదికగా విద్యార్థుల క్రీయాశీలతను పెంపొందించే గొప్ప అవకాశంగా నిలవాలి. ఈ తరహా మేకర్స్ స్పేస్లుప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగు మార్గదర్శకాలు అవుతాయి. విద్యార్థులు పరిశోధనల దిశగా తమ నైపుణ్యాలను అభివృద్ధిచేసుకోవాలి,"అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ కె. షణ్ముఖరావు , ప్రిన్సిపాల్ డాక్టర్ఎస్. శరవణకుమార్ , సెక్రటరీ సి.ఏ. చిత్త అమర్ సుధీర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. పతంజలి శాస్త్రి, ల్యాబ్ ఇంచార్జి జి. మహేష్, ఈఈఈ విభాగాధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "విద్యార్థులు ఈ మేకర్స్ స్పేసను సద్వినియోగంచేసుకుని ఇండస్ట్రీ నైపుణ్యాలకు అనుగుణంగా తమ సామర్థ్యాలను పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమం విద్యార్థులతో పాటు అధ్యాపకులందరిలో ఉత్సాహాన్ని కలిగించింది.

## గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా చెరుకుమల్లి రాధిక

**నేడు ప్రమాణ స్వీకారం**



**ఇబ్రహీంపట్నం, జూన్ 14(వార్తా ప్రభ ప్రతినిధి):**గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా కొండపల్లికి చెందిన జనసేన పార్టీ నాయకురాలు చెరుకుమల్లి రాధిక నియామితులయ్యారు. కూటమి సర్దుబాటులో భాగంగా రాధికకు డైరెక్టర్ పోస్టు లభించింది. కొండపల్లి జనసేన పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్ సతీమణి చెరుకుమల్లి రాధిక. గత మున్సిపల్ ఎన్నికల్లో 28 వ వార్డు లో జనసేన పార్టీ తరపున పోటీ చేసి ఓటమిపాలయ్యారు రాధిక. పార్టీ ప్రారంభం నుండి చెరుకుమల్లి దంపతులు తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పార్టీ కార్యక్రమాలు మరియు పలు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయానికి తమ వంతు కృషి చేశారు. ఈ సందర్భంగా పార్టీ కోసం పనిచేసిన నిజమైన కార్యకర్తకు లభించిన గౌరవంగా భావిస్తామని, తమకు ఈ పదవి లభించడానికి కారణమైన అధినేత పవన్ కళ్యాణ్ కు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ) కు, శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ కు ఇతర నాయకులకు తమకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు చెరుకుమల్లి దంపతులు. తమకు ఇచ్చిన బాధ్యతను శాయశక్తుల నిర్వహించి రైతుల సమస్యలు తీర్చడానికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా రాధిక తెలిపారు.

# జగన్ కి దమ్ము ధైర్యం వుంటే శాంతి భద్రతలపై చర్చకు రావాలి

● టిడిపి విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి కొట్టేటి హనుమంతురావు ● వై.ఎస్.జగన్ కి సవాల్ విసిరిన కొట్టేటి హనుమంతురావు ● సీఎం చంద్రబాబు పై ఎమ్మెల్యే జగన్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన కొట్టేటి ● 11 సీట్లకే జగన్ పరిమితం కావటానికి అరాచక పాలనే కారణం ● శాంతి భద్రతల గురించి ఎమ్మెల్యే జగన్ మాట్లాడటం విడ్డూరం



**విజయవాడ పశ్చిమ జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వైసిపి అధినేత, ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి పాలనలో అరాచకం,దుర్మార్గం విలయ తాండవం చేశాయి. జగన్ నియంత పాలనలో శాంతిభద్రతలకు విఘాతం కలిగి ప్రజలు ఎన్నో అవస్థలు పడ్డారు. జగన్ కి దమ్ము , ధైర్యం వుంటే రాష్ట్రంలోని శాంతి భద్రతల విషయం పై చర్చకు రావాలని తెలుగుదేశంపార్టీ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి కొట్టేటి హనుమంతురావు సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయంటూ వై.సి.పి ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ....శనివారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో (డ్రగ్స్) , గంజాయి విచ్చలవిడిగా సరఫరా, భూదందాలు, మహిళలపై అత్యాచారాలు జరిగాయి...అప్పుడు శాంతి భద్రతలు క్షీణించలేదా అంటూ సూటిగా ప్రశ్నించారు. సాక్షి మీడియాలో అమరావతి రాజధాని మహిళలను మురికి వ్యాఖ్యలతో అవమానిస్తే.....మహిళలకు జగన్ రెడ్డి, భారతి రెడ్డి క్షమాపణలు చెప్పకుండా తప్పించుకునేందుకు దొంగ నాటకాలను ఆడుతున్నారని మండిపడ్డారు. జగన్ అండ్ బ్యాచ్ కి నాటకాలు ఆడటం వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఈ డ్రామాలను ప్రజలను నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షుడు. ఏదాదిగా రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ సప్లై నిర్మూలించి మహిళల రక్షణకు అండగా నిలబడి శాంతి భద్రతలను కాపాడుతున్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి తో పాటు శాంతి భద్రతలను రక్షించటంలో లెటెస్ట్ టెక్నాలజీను పోలీసులకు అందించి అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తున్నారన్నారు. శాంతి భద్రతల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్ రెడ్డికి లేదన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు ఎమ్.డి.ఇర్ఫాన్ పాల్గొన్నారు.

# అలరించిన కూచిపూడి విభావరి



**శేరిలింగంపల్లి,జూన్ 14 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సంగీత నాటక అకాడమీ అవార్డీ కూచిపూడి నాట్య గురువర్యులు మద్దాలి ఉష గాయత్రీ శిష్య బృందం చే "కూచిపూడి విభావరి" ప్రదర్శించారు.వాతాపి గణపతి,స్వామినాథ,శివ దీక్ష, ప్రహ్లాద పట్టాభిషేకం,బాల కనకమయ,చక్కని తల్లికి,శ్రీ కృష్ణ జనన శబ్దం,అలరులు కురియగా,గొల్లకలాపం,తిల్లాన అంశాలను వాసవి చౌదరి,ఆశ్రిత షిండే,యశస్వినీ శ్రీ, శ్రద్ధ వారణాసి,సహస్ర,చేరిష్య లు ప్రదర్శించి మెప్పించారు.

# గ్యాస్ అండ్ లివర్ కేర్ క్లినిక్ లో ఉచిత ఫైబ్రో స్కాన్ క్యాంప్




**శేరిలింగంపల్లి,జూన్ 14 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్లో ఇటీవల పెరుగుతున్న ఫ్యాటీ లివర్ రోగులను దృష్టి లో పెట్టుకుని చందానగర్ నిత్య గ్యాస్ట్రో అండ్ లివర్ కేర్ క్లినిక్ లో ఉచిత ఫైబ్రో స్కాన్ క్యాంప్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపులో నిత్యా డయాగ్నస్టిక్ సెంటర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ మిథున్ జక్కన్ మాట్లాడుతూ రక్తదానం ఆవశ్యకత గురించి విరివిగా రక్తదానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు ఈ హెల్త్ క్యాంపులో దాదాపు 50 మందికి పైగా ఉచిత ఫైబ్రో స్కాన్ పరీక్షలు నిర్వహించారు.ఈ ఫైబ్రో స్కాన్ పరీక్ష వల్ల రోగులకు అతి తక్కువ సమయం లో అత్యంత ఖచ్చితత్వంతో కాలెయం లో పెరుగుతున్న కొవ్వును కనిపెట్టే అవకాశం ఉంతుందని నిర్వాహకులు తెలిపారు.ఇలాంటి క్యాంప్ లను తరచుగా నిర్వహిస్తున్నామని,దీని వల్ల రోగాన్ని తొందరగా కనిపెట్టి తగు జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని ఇలాంటి క్యాంపుల వల్ల ప్రజలకు వారు ఆరోగ్యం పట్ల మెరుగైన అవగాహన కల్పించవచ్చని ఉద్దేశంతోనే ఈ క్యాంప్ లను నిర్వహిస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోగలని పిలుపునిచ్చారు.

# జి. రామకృష్ణ కు డాక్టరేట్ ప్రదానం అభినందనీయం



**విజయవాడ జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గత మూడున్నర దశాబ్దాలుగా పశుసంవర్ధక శాఖ ముత్యాలంపాడు గ్రామీణ వైద్యశాలలో లైవ్ స్టాక్ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న పశ్చిమ కృష్ణా ఎన్జిజిఓ సంఘం ఉపాధ్యక్షులు జి. రామకృష్ణకు ఢిల్లీలోని ఎంబిఆర్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ప్రముఖ సినీ నిర్మాత, దర్శకులు, నటులు, తెలుగు సాంస్కృత కళ అధ్యక్షులు డాక్టర్ కె. విజయ్ కుమార్, సుప్రీంకోర్టు న్యాయవాది డాక్టర్ రామ్ అవతార్ శర్మ, ఢిల్లీ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ కిరణ్ సేతి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వేదికపై ఎం బి ఆర్ యూనివర్సిటీ చైర్మన్ సి. పి. యాదవ్ చేతుల మీదుగా శనివారంఈ పురస్కారం పొందటం ఎంతో సంతోషం ఇచ్చిందని రామకృష్ణ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. పశుసంవర్ధక శాఖలోవివిధ హోదాల్లో పనిచేసి, మూగ జీవులకు సేవలు అందించారు. ఆయన బాధ్యత నిర్వహించిన గ్రామంలో శిథిల వ్యవస్థలో ఉన్న పశువైద్యశాలలను ఎటువంటి ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూడకుండా కేవలం రైతుల యొక్క సహాయ సహకారాలతో నూతన భవన నిర్మాణాలు చేపట్టి పూర్తి చేశారు. గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల్లో మూగజీవాలకు అందించిన విలువైన సేవలు కూడా విశ్వవిద్యాలయం నిర్వాహకులు గుర్తించడంతో ఈ గౌరవ పురస్కారం తనకు లభించిందని రామకృష్ణ చెప్పారు. డాక్టరేట్ పొందిన సందర్భంగా ఏపీ ఎన్జిజిఓ రాష్ట్రఅధ్యక్షులు ఎ.విద్యాసాగర్ రాష్ట్ర జిల్లా నగర స్థాయి నాయకులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడి బోయిన రామస్వామి యాదవ్



**శేరిలింగంపల్లి,జూన్ 14 (వార్తాప్రభ)** :ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదర్శ్ నగర్ కమ్యూనిటీ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానం. రక్తం శరీరానికి ఇంధనం వంటిది అని అన్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీన ప్రపంచ రక్తదాతల కార్యక్రమాన్ని ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు.ఈ సంవత్సరం నినాదం రక్తదానం చేయండి ఆశను ఇవ్వండి - కలసి మనం ప్రాణాలను కాపాడుకుందాం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం స్వచ్ఛంద రక్తదానం పట్ల ప్రజలలో ఉన్న అపోహలను తొలగించి,రక్తదానం చేసేందుకు వారిని చైతన్య పరచడంతో పాటు రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియజేయడం అని అన్నారు. పౌష్టికాహార లోపం ఉన్నవారికి, వ్యాధి నిరోధక శక్తి మందగించిన వారికి,ప్రమాదాలలో గాయపడిన వారికి,అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన వారికి,యుద్ధ సమయంలో క్షతగాత్రులైన సైనికులకు,ప్రసవ సమయంలో గర్భిణులకు,తలసీమియా వ్యాధి గ్రస్తులకు రక్తం అవసరం పడుతుంది.రక్తం అవసరానికి తగినంత లభ్యత లేదు.సైన్స్ ఎంత అభివృద్ధి చెందినా రక్తం మానవ శరీరంలో మాత్రమే తయారవుతుంది.దేశవ్యాప్తంగా 4 కోట్ల యూనిట్ల రక్తం అవసరం అవుతుండగా 40 లక్షల యూనిట్లు మాత్రమే దొరుకుతుంది అని అన్నారు.దేశ జనాభాలో 50 శాతం మంది రక్తదానానికి అర్హులే.కాని ప్రతి 1000 మందిలో కేవలం నలుగురు మాత్రమే రక్తదానానికి ముందుకు వస్తున్నారు.సంపూర్ణ ఆరోగ్యవంతులైన స్త్రీ,పురుషులు 18 సంవత్సరముల నుండి 60 సంవత్సరముల వరకు రక్తదానం చేయవచ్చు. పురుషులైతే ఒక సంవత్సరములో మూడు నుండి నాలుగు మార్లు రక్తదానం చేయవచ్చు.స్త్రీలు రెండు పర్యాయములు ఇవ్వవచ్చు. రక్తదానం చేయడం వలన ఒకరి ప్రాణాన్ని కాపాడామనే ఆత్మ సంతృప్తి మనకు కలుగుతుంది. రక్తదానం అధిక బరువు తగ్గడంలో సహాయ పడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. గుండె జబ్బులు,క్యాన్సర్ ల వంటి రోగాల బారిన పడకుండా కాపాడటంతో పాటు మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తుంది. రక్తదానం వలన యిటువంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయి.కావున అర్హులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి అని కోరారు.కార్ల్ ల్యాండ్ స్టీనర్ 1868 జూలై 14న ఆస్ట్రేలియాలో జన్మించాడు.ఆయన జీవశాస్త్రవేత్త మరియు వైద్యుడు.ఆయన మానవరక్తంలో గ్రూపులను కనుగొన్నాడు.దానికి గాను ఆయనకు 1930లో శరీరధర్మశాస్త్రానికి సంబంధించి నోబెల్ బహుమతిబి లభించింది. ఆయన పోలియో వైరస్ ను కూడా కనిపెట్టాడు.ఆయన చేసిన సేవలకు గాను ఆయన జన్మదినమైన జూన్ 14ను ఆయన గౌరవార్థం ప్రపంచ రక్తదాతల దినోత్సవంగా జరుపుకుంటున్నాము అని అన్నారు.ఈ సందర్భంగా కర్మయోగులైన 20 మంది రక్తదాతలకు (పదిసార్లు పైబడి రక్తదానం చేసినవారు) ఆత్మీయ సత్కారము శాలువాతో సత్కరించి బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్,అమ్మయ్య చౌదరి, పాలం శ్రీను,జి.వి.రావు,ప్రేమ్ సింగ్,బసవరాజు,కుర్రా మహేష్.సుధాకర్,బోయిన మహేష్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్,రామారావు,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నేత గుండె దయానంద్ జన్మదిన వేడుక



**శేరిలింగంపల్లి,జూన్ 14 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండె దయానంద్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు డివిజన్ పరిధిలోనీ మక్త లోని గుండె గణేష్ ముదిరాజ్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆకుల లక్ష్మణ్ ముధిరాజ్, జాజేరావ్ శ్రీను, రాము,శేఖర్, శివ,నరేష్, పాపయ్య ముధిరాజ్, నర్సింగ్ లు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతిభకు పేదరికం అడ్డుకాదు-ఎమ్మెల్యే వసంత

## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేత



**మైలవరం జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి):**ప్రతిభకు పేదరికం అడ్డుకాదని మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు అన్నారు.స్థానిక వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కల్యాణ మండపంలో షైనింగ్ స్టార్స్- 2025 పేరిట విద్యార్థులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు.తమ సొంత నిధులతో 130 మంది విద్యార్థిని, విద్యార్థులకు రూ.7.40 లక్షలు అందజే శారు.చదువుల్లో అత్యదిక మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించి ప్రతిభ చూపిన సుమారు 120మంది విద్యార్థిని, విద్యార్థులను సన్మానించి నగదు అందజేశారు. టెన్త్ లో పాఠశాల స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన 112 మందికి రూ.5వేలు చొప్పున రూ.5.60 లక్షలు, నియోజకవర్గ స్థాయిలో టెన్త్ లో మొదటి స్థానాల్లో నిలిచిన ముగ్గురికి రూ.10 వేలు చొప్పున రూ.30 వేలు, ఇంటర్మీడియట్ లో నియోజకవర్గంలో ఐదు మండలాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన 15 మందికి రూ.10 వేలు చొప్పున రూ.1.50 లక్షలు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు.ముందుగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు స్వయంగా అల్పాహారాన్ని వడ్డించి, వారితో ముచ్చటిస్తూ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అల్పాహారం తీసుకున్నారు.ఈ సందర్భంగా వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థులకు తన ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందన్నారు. ప్రతిభకు పేదరికం ఎప్పుడూ అడ్డు కాదన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం కూడా ముఖ్యమన్నారు.తాను కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థినే అంటూ, ప్రభుత్వ పాఠశాలల నుండే ఐఏఎస్ లు, ఐపీఎస్ లు, ఎందరో గొప్పవాళ్ళు వచ్చారంటూ విద్యార్థిని, విద్యార్థులకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు స్ఫూర్తినిచ్చారు.ప్రతి విద్యార్థి టాప్ ర్యాంకులను, మార్కులను సాధించడంతో పాటు వారి నైపుణ్యాన్ని కూడా మెరుగుపరచుకు ని దానికి అనుగుణంగా సృజనాత్మకతను పెంపొందించుకుంటూ వారు ఎంచుకున్న లక్ష్యాల ను సాధించాలన్నారు.విద్యార్థిని, విద్యార్థులు చదువుకోటానికి తల్లిదండ్రులు కూడా ఇంటి వద్ద ఆహ్లాదకరమైన మంచి వాతావరణం కల్పించాల న్నారు. విద్యార్థులు కూడా అరచేతిలో అమరిపోతున్న సమాచార వ్యవస్థ సెల్ ఫోన్ టెక్నాలజీని కూడా విజ్ఞానాన్ని పెంపొందించుకో వడానికి వినియోగించాలి తప్ప, ఇతరత్రా వ్యాపకాలపై దృష్టి పెట్టకూడదన్నారు.దీనిపై తల్లిదండ్రులు కూడా వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.ఆర్థిక స్థితిగతులు బాగా లేదంటూ ఎమ్మెల్యే గారి ముందు కంటతడి పెట్టిన పలువురు విద్యార్థిని, విద్యార్థులల సమస్యలపై ఎమ్మెల్యే గ తానున్నానంటూ భరోసా కల్పించారు. ప్రతిభ చూపితే తన ప్రోత్సాహకాలు ఎప్పుడూ ఉంటాయని తక్షణమే పలువురిని విద్యా అవసరాల నిమిత్తం దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు.విద్యార్థులకు ఉచిత విద్య, స్కూల్ కిట్, బుక్స్, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం తో పాటు వారి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం దూరదృష్టితో ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేసిందన్నారు. మైలవరం నియోజకవర్గంలో దాదాపు 38,800 మంది విద్యార్థిని, విద్యార్థులకు సుమారు 50 కోట్ల రూపాయలను జమచేసినట్లు వెల్లడించారు. తల్లికి వందనం నగదును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు,ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బడిగంట మ్రోగే వేళ ..మన చిన్నారుల కోసం....

బడి పంతులు మాటలతో ఓ పాట...
భారతీయ రారా బంగరు భారతీయా రారా
బాగా చదువుకోరా నువ్వు బాగా ఎదగాలి రా
భారతీయా రారా బంగరు భారతీయ రారా
బాగా చదువుకోరా నువ్వు బాగా ఎదగాలి రా
తుంటరి అల్లరి పనులు భారతీయ మానాలిరా
కాల్చే పీల్చే చోటులు లోతైన నీటి ఆటలు మానాలిరా
రోజూ బొమ్మ వేయి కాస్తయినా పాఠం రాయి
పాఠం చక్కగా చదివితే నీ విలువే పెరిగేనురా...
భారతీయ రారా!!
నేర్చే గుణమే నీకుంటే ఈ లోకమే నీదౌనురా..
కృషి చేసే లక్షణముంటే విజయబావుటా ఎత్తేవురా..
వినయం వివేక ధైర్యం ఓ వీరుడి కుండే కథనం
రోజూ బడికి రావడం తిరుగులేని నీ హక్కురా
భారతీయ రారా !!

డా ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్ది)
గుడివాడ.

# క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జూన్ 14 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ సుభాష్ నగర్ డివిజన్ ఎస్.ఆర్.నాయక్ నగర్ లోని బాడ్మింటన్ ఇండోర్ షటిల్ కోర్ట్ నందు ఏస్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న బాడ్మింటన్ టోర్నమెంట్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అనంతరం టాస్ వేసి టోర్నమెంట్ ను ప్రారంభింపచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జి.హేమలతా సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఏవి శేషా చారి, భాస్కర్ రెడ్డి, అనిల్, ఎస్.ఆర్. నాయక్ నగర్ , అపురూప కాలనీ, మోడీ బిల్డర్స్, జనప్రియ అపార్ట్మెంట్ లకు కార్యవర్గ సభ్యులు రమణ, రామకృష్ణ, సత్యనారాయణ, గణేష్, పూర్ణచందర్ గుప్తా, మహేష్, దుర్గా ప్రసాద్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# యోగా నిర్వహించిన పశ్చిమ తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది



**విజయవాడ పశ్చిమ జూన్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పచ్చిమ నియోజగవర్గంలో యోగా ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టర్ ఆదేశాలు మేరకు పశ్చిమ తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది కె బి ఎన్ కళాశాల్లో యోగా ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది అందరూ పాల్గొన్నారు. యోగా ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ తహశీల్దార్ ఎస్ కే ఇంతియాజ్ పాషా కార్యాలయం సిబ్బంధి పాలల్గొన్నారు.

# బిజెపి ఉపాధ్యక్షురాలుగా నడికట్ల రోజా నియామకం

## నియామక పత్రాన్ని అందజేసిన పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్



**దుండిగల్ జూన్ 14 (వార్తాప్రభ) :** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కుత్బుల్లాపూర్ బిజెపి దుండిగల్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షురాలు గా నడికట్ల రోజాను నియమించారు. శనివారం గండి మైసమ్మ బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన బీజేపీ సమావేశంలో భాగంగా పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా నడికట్ల రోజా మాట్లాడుతూ... పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకోవడం తనకి ఎంతో సంతోషంగా ఉందని, తనకిచ్చిన ఈ బాధ్యతను సమర్థవంతంగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, బిజెపి దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ఆకుల విజయ్, రెడ్డం రాజేశ్వరి, వెంకటేష్ నాయక్, ఆంజనేయులు, విగ్నేష్ చారి, ఆకుల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ఎమ్మెల్యే ఇంట్లో వ్యక్తి ఆత్మహత్య

**హైదరాబాద్, జూన్ 14 (వార్తాప్రభ)** తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇంట్లో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఎమ్మెల్యే ఇంట్లో పనిచేసే గంధమల్ల రవి ఐలయ్య ట్లోని 3వ అంతస్తులో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గత కొంతకాలంగా గంధమల్ల రవి విషయమై వారం రోజుల క్రితం ఐలయ్య ఇంట్లో గొడవ జరిగినట్లు సమాచారం.

# మత్స్యసంపద సమృద్ధిగా లభించి, మత్స్యకార కుటుంబాలు సంతోషంగా జీవించాలి

● గంగమ్మ తల్లికి ఎమ్మెల్యే వనమాడి పూజలు



**కాకినాడ,జూన్ 14 (వార్తాప్రభ) :** మత్స్య సంపద సమృద్ధిగా లభించి, మత్స్యకార కుటుంబాలు సుఖ సంతోషాలతో జీవించాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) పేర్కొన్నారు. వేట విరామం అనంతరం మళ్ళీ సముద్రంలో వేటకు బయలు దేరే సమయంలో కాకినాడ ఏటిమొగలో కాకినాడ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీగణపతి, శ్రీకాల భైరవస్వామి, శ్రీ మత్స్యనారాయణ, శ్రీ గంగమ్మ తల్లి అమ్మ వార్ల ఆలయంలో మత్స్యకారులు గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు నిర్వహించారు. సముద్ర దేవతగా భావించే గంగమ్మ తల్లిని శాంతింపజేసి, సముద్రంలో ఎటువంటి ప్రమాదాలు కలగకుండా ఉండాలని ప్రార్థిస్తూ హెూమాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లికి కుంభం సమర్పించి, ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. మత్స్య సంపద విరివిగా లభించాలని, మత్స్యకార కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆశిస్తూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేట ప్రారంభానికి ముందు గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించడం మత్స్యకారుల ఆధ్యాత్మిక విశ్వాసానికి నిదర్శనమని, సముద్రం మత్స్యకారులకు జీవనాధారం కావడంతో గంగమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని కోరుతూ శ్రద్ధాభక్తులతో ప్రతి సంవత్సరం నిర్వహిస్తారని తెలిపారు. ప్రతీ ఏటా ఏప్రిల్ 15 నుండి జూన్ 15 వరకు మత్స్యకారులకు సముద్రంలో వేట నిషేధం అమలు చేయడం ఆనవాయితీగా వస్తుందని, వేట విరామం సమయంలో మత్స్యకారులకు ప్రభుత్వం తరుపున 20 వేల రూపాయలు చొప్పున అందజేసి ఆదుకున్న ఘనత సీఎం చంద్రబాబుదేనని అన్నారు. రెండు నెలల వేట విరామం అనంతరం తిరిగి సముద్రంలోకి వేటకు వెళ్లే ముందు మత్స్యకారులు గంగమ్మ తల్లికి పూజలు చేయడం అనాదిగా వస్తున్న ఆచారమని దానిలో భాగంగా కాకినాడ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆధ్యాత్మిక కార్యక్రమం, అన్నదానం చేపట్టడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, అసోసియేషన్ అధ్యక్షులు సంగాని నాగేశ్వరరావు, మత్స్యకార నాయకులు బలసాడి రంగారావు, పినపోతు తాతారావు, ఉపాధ్యక్షులు మల్లాడి రాజు, పాలెపు ధర్మారావు, లంకే నూకరాజు, ప్రధాన కార్యదర్శి నాటి ధర్మారావు, కార్యదర్శిలు చెక్కా లక్ష్మణరావు, వనమాడి కోయ రాజు, పినపోతు శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలు లంకాడి వీర్రాజు, కొంపెల్ల రాంబాబు, పొన్నాడ లోకేష్ వర్మ, పెమ్మాడి విశాఖ, ట్రజరర్ చింతా పెర్రాజు, సంగాని ధర్మా రావు తదితరులు ఉన్నారు.

## తల్లుల కళ్లలో ఆనందం చూస్తున్నాం - గుడివాడ జనసేన శ్రేణులు




**గుడివాడ,జూన్ 14 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల అకౌంట్ లో డబ్బులు జమ చేసే కార్యక్రమం ప్రారంభమైంది. శనివారం ఉదయం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ గార్ల చిత్రపటాలకి పాలాభిషేకం చేశారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో మొత్తం ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఈ పథకం ద్వారా డబ్బులు జమ చేయటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు సౌమ్య, కళ్యాణి, కనకదుర్గ లు పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, సాయన రాజేష్, షేక్ మీరా షరీఫ్, సుంకర వెంకట్, పి రాజేష్, కిరణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా జరిగిన శ్రీ లక్ష్మీ గణపతి హెూమ పూజలు



**గుడివాడ,జూన్ 14 (వార్తాప్రభ) :** పట్టణం మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన మండపంలో సంకటహర చతుర్దశి పర్వదిన వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా నిర్వహించిన లక్ష్మీ గణపతి హెూమ పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు కపిలవాయి అశోక్ శాస్త్రి పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు ముగిసిన తరువాత హెూమగుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. లోక కళ్యాణార్థమే దేవస్థానంలో సంకటహర చవితి రోజున శ్రీ లక్ష్మీ గణపతి హెూమ పూజలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ సాయన రాజేష్ తెలియజేశారు. హెూమ పూజల్లో ఈవో యార్లగడ్డ వాసు, కమిటీ సభ్యులు పంచుమర్తి శ్రీనివాసరావు, శలంకాయల లీలా కుమారి, శైలజ, పోతురాజు, ఉద్యోగులు పి.వి. మురళీ, సిబ్బంది నారాయణ, పెద్ద సంఖ్యలో భక్తులు, వేద పండితులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యా శిబిరం లో 61 మందికి కళ్ళ జోడులు పంపిణీ




**పెనుగంచిప్రోలు,జూన్ 14 (వార్తాప్రభ) :** జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో గత వారంలో శంకర్ నేత్రాలయం విజయవాడ వారి వద్ద గౌరవరం మరియు ముండ్లపాడు గ్రామాల ప్రజలకు ఉచిత కంటి నేత్ర చికిత్సలలో శుక్లములు, పొరలు, ఆపరేషన్లు చేసిన వారికి ఈరోజు ఆయా గ్రామాలలో మరల పరీక్షలు నిర్వహించి చివరిగా కళ్లజోడులను అందించారు. గౌరవరం గ్రామంలో 29 మందికి, ముళ్లపాడు గ్రామంలో 32 మందికి పరీక్షలు నిర్వహించి 61 మందికి కళ్ళజోడులు అందించుటకు తగిన ఏర్పాట్లు చేయటమైనదని ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవరం సర్పంచి మొత్తం వెంకటేష్ పావని, విద్యా కమిటీ చైర్మన్ షేక్ వద్దందు సైదా, కొప్పుల రాము, కటకం నాగ గ్రూపు సభ్యులు మరియు ముండ్లపాడు గ్రామ టిడిపి నాయకులు ఉమ్మినేని పుల్లారావు, పాల్గొన్నారు.

## రక్త దానం జీవన దానం

● రాజాంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా రక్త దాతలకు సత్కారం.





**రాజాం, జూన్ 14 (వార్తాప్రభ) :** రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి అని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాజాం శాఖ చైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్, జాతీయ యువజన అవార్డ్ గ్రహీత రెడ్ క్రాస్ ప్రతినిధి పెంకి చైతన్య కుమార్ లు తెలిపారు. రక్త గ్రూపుల ను కనుగొన్న కార్ల్ ల్యాండ్ స్టీనర్ చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా 45 సార్లు రక్తదానం చేసిన ప్రభుత్వ ఐటిఐ అధ్యాపకులు మండల చైతన్య కుమార్, రాజాం చిరంజీవి ఫాన్స్ ప్రతినిధులు వావిలపల్లి చంద్రశేఖర్, కర్ణేన జనార్దన్ మరియు 15సార్లు రక్తదానం చేసిన మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణను మెమోంటో శాలువా షీల్డ్ తో సత్కరించారు. ఇకమీదట కూడా రాజాం ప్రాంతంలో రెడ్ క్రాస్ ద్వారా రక్తదానం పై అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు అవగాహన కార్యక్రమాలు మరింతగా విస్తృతం చేస్తామని కొత్తా సాయి ప్రశాంత్ కుమార్ మరియు పెంకి చైతన్య అన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా సెక్రటరీ ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్ జూనియర్ రెడ్ క్రాస్ కో ఆర్డినటర్ అదపాక దామోదరరావు పాల్గొన్నారు.

## అవనిగడ్డ నియోజకవర్గంలో మొదటి ఏడాది రూ.822 కోట్లతో అభివృద్ధి

- ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.



**అవనిగడ్డ,జూన్ 14 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గంలో మొదటి ఏడాది రూ.822 కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేసినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం సాయంత్రం అవనిగడ్డలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జల వనరుల శాఖ ద్వారా రూ.12.191 కోట్లు, వ్యవసాయ శాఖ ద్వారా రూ. 204.352 కోట్లు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.53.320 కోట్లు, ఆర్.అండ్.బీ శాఖ ద్వారా రూ.28.060 కోట్లు, శిశు సంక్షేమ శాఖ ద్వారా రూ.1.488 కోట్లు, హౌసింగ్ శాఖ ద్వారా రూ.2.120 కోట్లు, విద్యుత్ శాఖ ద్వారా రూ.4.730 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా రూ.1.184 కోట్లు, మత్స్య శాఖ ద్వారా రూ.4.135 కోట్లు, ఆర్.డబ్ల్యూ.ఎస్ శాఖ ద్వారా రూ.4.175 కోట్లు, వెలుగు శాఖ ద్వారా రూ.280.400 కోట్ల అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖల ద్వారా మరిన్ని అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ఇవన్నీ కలిపి రూ.601 కోట్ల 24 లక్షల 50 వేల అభివృద్ధి పనులు సాకారం చేసినట్లు తెలిపారు. వీటితో పాటు నియోజకవర్గంలో సంక్షేమ పథకాల ద్వారా రూ.221 కోట్ల ఏడు లక్షల 60వేలు వెచ్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

**గొప్ప విజయం క్షిపణి కేంద్రం..** రూ.1500 కోట్లతో నాగాయలంక క్షిపణి కేంద్రం పనులు ప్రారంభం కావటం తొలి ఏడాదిలో గొప్ప విజయం అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా నియోజకవంర్గంలో రూ.ఇరవై వేల కోట్ల అభివృద్ధి జరుగుతుందన్నారు. కీలకమైన ఔట్ ఫాల్ స్లూయిజుల పునర్ నిర్మాణానికి నిధుల సాధనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దేశానికి పతకాలు అందిస్తున్న క్రీడాకారుల కోసం నాగాయలంక వాటర్ స్పోర్ట్స్ అకాడమీ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కోడూరు - అవనిగడ్డ ప్రధాన రహదారి నిర్మాణం పూర్తి చేశామన్నారు. పులిగడ్డ అక్విడెక్ట్ సమగ్ర అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీ అమలు క్రమంలో మిగిలిన హామీల అమలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ప్రతి అభివృద్ధి పనుల నిధులను పారదర్శకంగా ప్రకటించి ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అపూర్వ విజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా మరిన్ని అభివృద్ధి నిధులు సాధించి నియోజకవర్గ ప్రగతి సాధిస్తామని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# గుడివాడలో తల్లికి వందనం.. వడివడిగా తల్లుల ఖాతాల్లో నిధులు జమ

● సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎమ్మెల్యే రాము లకు ధన్యవాదాలు చెప్తున్న కుటుంబాలు.. ఒకే ఇంట్లో ముగ్గురు పిల్లలు.. ఇద్దరు పిల్లలున్న అనేక కుటుంబాలకు నిధులు జమ.. మన మిత్ర వాట్సప్, గ్రామ, వార్డు సచివాలయాల్లో 16 నుంచి వినతుల స్వీకరణ..




**గుడివాడ,జూన్ 14 (వార్తాప్రభ) :** అమ్మ కళ్లలో ఆనందం.. ఖాతాల్లో 'తల్లికి వందనం' జమ.. పట్టణంలో ఇప్పటివరకు ఒకే ఇంట్లో ఉన్న ముగ్గురు పిల్లలకు అమ్మఒడి నగదు చెల్లింపు. పలు కుటుంబాలకు 39వేలు.. 26వేలు.. ఇలా ఇంట్లో ఒకరు, ఇద్దరికి మించి ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం నగదు పడుతుండటంతో అమ్మ కళ్లలో అంతులేని ఆనందం కనిపిస్తోంది. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలున్న పలువురు తల్లుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ కావడం, మెసేజ్‌లు రావడంతో వారి కుటుంబాల్లో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తమ పిల్లల చదువుకు సాయం చేసిన చంద్రబాబు ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతున్నారు. ఒకే కుటుంబంలో ముగ్గురికి.. పట్టణానికి చెందిన పరింకాయలకాయల లక్ష్మికు, వలివర్తిపాడుకు చెందిన కోటేశ్వర గంగ, డొక్కు మాల అనంత కుమార్ ముగ్గురు పిల్లలకు తల్లికి వందనం నగదు జమ అయ్యింది. పట్టణానికి చెందిన సలీం మునిసా, తిరుపతమ్మ, వసంతవాడ పేరయ్య, శ్రీనివాసరావు ఇలా ఇద్దరు పిల్లలున్న అనేకమంది ఖాతాల్లో 26వేల చొప్పున తల్లికి వందనం నగదు జమ అయ్యింది. ఇలా అనేక కుటుంబాల్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ నిధులు జమ అవుతున్నాయి.

**అర్హులైన తల్లులందరి ఖాతాల్లో తల్లికి వందనం నిధులు : అధికారులు**

ఆదివారం రాత్రి వరకు జమవుతూ ఉంటాయి. నిధులు పడకపోతే సోమవారం నుంచి 'మనమిత్ర వాట్సప్', గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి డేటాలో పొరపాట్లు ఏమైనా ఉంటే తెలియచేస్తే.. వాటిని సరిదిద్ది అర్హులను గుర్తిస్తామని అధికారులు తెలిపారు. కొందరి తల్లుల బ్యాంకు ఖాతాలు యాక్టివ్ గా లేకపోవడంతో నిధులు వెనక్కి వచ్చాయనీ అధికారులు తెలిపారు.ఖాతాలను యాక్టివేట్ చేసుకోవాలని వారి ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నామన్నారు. ఒకటో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో చేరే విద్యార్థులకు జులైలో తల్లికి వందనం అమలు అవుతుందన్నారు. తల్లులు లేని పిల్లలుంటే వారికి తండ్రి లేదా సంరక్షకుల ఖాతాలో జమచేస్తామని అధికారులు తెలియచేశారు.

### కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని మరోసారి నిరూపితం..



సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని మరోసారి నిరూపితమైంది. నా ఇద్దరు పిల్లల ఖాతాల్లో 26 వేల తల్లికి వందనం నిధులు జమ అయ్యాయి. దరఖాస్తు చేయకుండానే నిదులు జమ కావడం ఆశ్చర్యంగా ఉంది. అయినా పేద వర్గాల మంచి కోసం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు..

– శ్రీనివాసరావు (బంటుమిల్లి రోడ్డు నివాసి)

### మా కుటుంబానికి చేయూత తల్లికి వందనం



శుక్రవారం సాయంత్రం నా ముగ్గురు పిల్లలకు 39వేలు తల్లికి వందనం నిధులు నా ఖాతాలో జమ అయ్యాయి. జగన్ మాదిరి, సీఎం చంద్రబాబు కూడా చేస్తాడనుకున్నాం. కానీ అలా కాకుండా అందరి పిల్లలకు తల్లికి వందనం నిధులు వేయడం సంతోషంగా ఉంది. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబుకు చేతులెత్తి నమస్కరిస్తున్నాం. మా అందరి మంచి కోసం కష్టపడుతున్న ఎమ్మెల్యే రాముకు పేదలందరం అండగా ఉంటాం..

–పరింకాయల లక్ష్మి (1వ వార్డు)

### సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే రాములకు కృతజ్ఞతలు..



పేద కుటుంబానికి చెందిన నాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారిని కష్టపడి చదివించుకుంటున్నాను. ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు నా ఇద్దరు పిల్లలకు 26వేలు నా ఖాతాలో జమ అయ్యింది. ఇచ్చిన మాట నిలబెట్టుకొని పిల్లల చదువుకు చేయూతనిస్తున్న సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు. మా సమస్యలపై స్పందిస్తూ మాకు అండగా నిలుస్తున్న గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు మా ధన్యవాదాలు..

–తిరుపతమ్మ (1వ వార్డు)

# ఫార్మసీ కళాశాలలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం వేడుకలు









**గుడివాడ,జూన్ 14 (వార్తాప్రభ) :** వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాటికల్ సైన్సెస్, గుడ్లవల్లేరు మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు ఐపీఎ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు మాట్లాడుతూ రక్తదానం గొప్ప మానవతా సేవ అని ప్రతి విద్యార్థి మంచి చెడులను గమనిస్తూ మంచి మార్గాన్ని అనుసరించి సమాజహిత కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఏ లక్ష్మణరావు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు తరచూ రక్తదానం, సేవా కార్యక్రమాలు డిజాస్టర్ మేనేజ్మెంట్ తదితర కార్యక్రమాలు సంయుక్త నిర్వహణ కొరకు కృష్ణా జిల్లా రెడ్ క్రాస్‌తో అవగాహన ఒప్పందం చేసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా రెడ్ క్రాస్ సెక్రటరీ శంకర్ నాథ్ మాట్లాడుతూ నిరంతరం ప్రమాదాలకు గురయ్యే వారికి గర్భిణీ స్త్రీల ప్రసవ సమయంలో, రక్తహీనత ఉన్న వారికి తలసేమియా మరియు క్యాన్సర్ రోగుల అవసరాలకు నిరంతరం రక్తం కావాలని, రక్తం దానం ద్వారా సేకరించడం తప్పితే తయారు చేసే పరిస్థితి లేదని కావున ప్రతి విద్యార్థి నిరంతరం రక్తదానానికి సిద్ధంగా ఉండాలని కోరుతూ రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా అత్యధిక యూనిట్లు రక్తదానం చేసిన గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల తరపున ప్రిన్సిపాల్ కరుణ కుమార్, రెడ్ క్రాస్ తో అవగాహన ఒప్పందం చేసుకొని సమాజ హిత కార్యక్రమాలు నిర్వహణకు సహకరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, రక్తదానం చేసే విధంగా దాతలకు ప్రేరణ కల్పించిన స్టార్ విద్యాసంస్థల డైరెక్టర్ అయ్యప్ప స్వామి, నిరంతరం రెడ్ క్రాస్ సంస్థకు వారి ఉద్యోగులచే రక్తదానం చేస్తున్న గోద్రెజ్ ఆగ్రో వెట్ సంస్థ, 83 సార్లు రక్తదానం చేసిన మాచర్ల రామకృష్ణ లను రెడ్ క్రాస్ తరఫున ఘనంగా సత్కరించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వీఆర్వో చంద్రశేఖర రావుని నడిపిన జిల్లా సెక్రటరీ శంకర్ నాథ్, ట్రెజరర్ రామ్ బాలాజీ లను కాలేజీ యాజమాన్యం సత్కరించింది. కార్యక్రమంలో ప్రోగ్రాం కు ఆర్డినేటర్ నాగుల్ మీరావలి, వినోద్ కళాశాల సిబ్బంది, మరియు రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

**అడవినెక్కలంలో రక్తదాన శిబిరం.. :** ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా అడవినెక్కలంలోని జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ టెన్త్ బెటాలియన్ కమాండెంట్ వివి ప్రసన్నకుమార్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా సెక్రటరీ శంకర్ నాథ్ వారిని సత్కరించారు. టెన్త్ బెటాలియన్ సిబ్బంది 46 మంది రక్తదానం చేయగా డాక్టర్ పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ హనుమంతయ్య మరియు సిబ్బంది రక్త సేకరణ చేశారు. రక్తదాతలను రెడ్ క్రాస్ తరఫున అభినందించారు. ఈ రక్తదాన కార్యక్రమంలో సెకండ్ కమాండెంట్ లు నిరంజన్ సింగ్ జఫరుల్లా ఇస్లాం, ఏఎస్ఐ కిరణ్ మరియు ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నీట్ లో ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన ఆదిత్య







**కాకినాడ,జూన్ 14 (వార్తాప్రభ) :** నేడు ప్రకటించిన నీట్-2025 ఫలితాలలో 625/720 మార్కులతో వి.సాయి భవ్య హర్షిణి 227వ ఆలిండియా ర్యాంకును సాధించి ఆదిత్య విద్యా పటిమను జాతీయ స్థాయిలో ఇనుమడింప చేసారు. ఎన్ టి ఎం వారు ప్రకటించిన నీట్-2025 ఫలితాలలో డి. సవన్ కార్తికేయ 109 వ ఆలిండియా ర్యాంకు,వి. సాయి భవ్య హర్షిణి 227వ ఆలిండియా ర్యాంకు, డి. శ్రీనివాస రిషిత్ 890వ ఆలిండియా ర్యాంకులను సాధించారని ఆదిత్య విద్యా సంస్థల సెక్రటరీ ఎన్.కె.దీపక్ రెడ్డి తెలిపారు. ఆలిండియా నీట్-2025 ఫలితాలలో 550 మార్కులు పైన 12 మంది విద్యార్థులు, అత్యున్నత మార్కులు సాధించి, ఆంధ్రప్రదేశ్ విద్యా రంగంలో ఆదిత్య అగ్రగామియని ఋజువు చేసుకొందని, ఆదిత్య విద్యాశసంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి తగినన్ని టెస్టులతో ప్రాక్టీస్ చేయించామని తెలియజేశారు. ఈ సందర్భంగా విజేతలను ఆదిత్య విద్యా సంస్థల సెక్రటరీ ఎన్.కె.దీపక్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ కు అడ్మిషన్లు ఆదిత్య గంగరాజు నగర్ మారిక వలస, విశాఖపట్నంలో ప్రారంభించారని తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల హాస్టల్ డైరక్టర్ ఎన్. లక్ష్మీరాజ్యం,ఆదిత్య విద్యాసంస్థల డైరక్టర్ ఎన్.శృతి, డైరక్టర్ ఎన్. సుగుణ, ప్రిన్సిపాల్స్ జె. మోయిన, పి.సత్యనారాయణ రెడ్డి, కో-ఆర్డినేటర్ కె. లక్ష్మీకుమార్,అకడమిక్ డైరక్టర్ ఎస్. వి. రాఘవరెడ్డి,ఎస్. పి. గంగిరెడ్డి,ఐఐటి క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ ఎమ్.ఫణీంద్ర , ఆదిత్య నిర్వహణలో గల ఇతర కేంద్రాలలో గల కళాశాలల ప్రిన్సిపాల్స్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను,ఉత్తమ శిక్షణనందించిన అధ్యాపకులను అభినందించారు.

# ఖిల్లాపై యోగా సాధకుల థిల్లానా..

● ప్రకృతి రమణీయం.. ఆసనాలు కమనీయం ● యోగా లయలతో పులకించిన కొండపల్లి ఖిల్లా ● వందలాదిగా తరలివచ్చిన ప్రభుత్వ ఉద్యోగులు ● ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సారథ్యంలో అద్భుతంగా సాగిన యోగాంధ్ర







**విజయవాడ,జూన్ 14 (వార్తాప్రభ) :** చారిత్రక, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచిన కొండపల్లి ఖిల్లాపై ప్రకృతి రమణీయత మధ్య యోగా సాధకుల థిల్లానా అద్భుతంగా సాగింది. యోగాసనాల శ్వాస లయలతో కొండపల్లి ఖిల్లా పులకించింది. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఎన్‌టీ ఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సారథ్యంలో శనివారం కొండపల్లి కోటపై ప్రత్యేక యోగాసనాల అభ్యసన కార్యక్రమం విజయవంతమైంది. కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఏపీఎన్‌జీజీవో అధ్యక్షులు ఎ.విద్యాసాగర్.. వందలాది స్థానికులు, ఉద్యోగులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా మే 21 నుంచి పండగలా ప్రతి గ్రామం, పట్టణంలో యోగ సాధన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. పర్యాటక ప్రాంతాల్లోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే గాంధీ హిల్, పవిత్ర సంగమం, హరిత బెరం పార్కులో కార్యక్రమాలు నిర్వహించామని, శనివారం హరిత శోభకు, చారిత్రక ఔన్నత్యానికి నిలువుటద్దంగా ఉన్న కొండపల్లి ఖిల్లాపై యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. మన చారిత్ర వారసత్వ సంపద అయిన యోగా నేడు విశ్వవ్యాప్తమైందని, బీపీ, మధుమేహం, హార్మోన్ల అసమతుల్యం వంటి జీవనశైలి అనారోగ్య సమస్యలను ఎదుర్కొనేందుకు యోగా రామబాణం అని పేర్కొన్నారు. 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్‌ను నేర్చుకొని ప్రతిరోజూ యోగ సాధనను భాగం చేసుకొని ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలన్నారు. గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి దార్శనికత అయిన వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలను చేరుకోవడంలో భాగంగా ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి యోగాసనాలు పునాది వేస్తాయని



కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలు నిరాటంకంగా జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ యోగా సనాల ఆచరణకు రోజులో కొంత సమయాన్ని కేటాయిం చాలని సూచించారు. యోగా తో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం సొంతమవుతుందని, పర్యాటక ప్రాంతాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు, యోగా ఔన్నత్యాన్ని చాటిచెప్పేందుకు ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**ప్రపంచానికి మన దేశం ఇచ్చిన గొప్ప కానుక యోగా: ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్**

ప్రపంచానికి మన దేశం ఇచ్చిన గొప్ప కానుక యోగా అని, ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఉన్న కొండపల్లి ఖిల్లాపై జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ అన్నారు. మే 21 నుంచి యోగాంధ్ర మాసోత్సవాలు జరుగుతున్నాయని.. దేశ సంస్కృతి, వారసత్వ పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని.. ఇలాంటి మంచి కార్యక్రమాల్లో ఏపీ ఎన్‌జీజీవో ఎప్పుడూ భాగస్వామ్యం అవుతూ తోడ్పాటునందిస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగ విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించి, మంచి ఫలితాలు సాధించేందుకు యోగాసనాల అభ్యసన దోహదం చేస్తుందన్నారు. ఒత్తిడి రహిత జీవితం కోసం యోగాను మన దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఇంతమంచి కార్యక్రమంలో ఎన్‌జీజీవోను భాగస్వామ్యం చేసినందుకు గౌరవ కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు విద్యాసాగర్ తెలిపారు. అలరించిన కళాత్మక, సందేశాత్మక సాంస్కృతిక కార్యక్రమాలు: కొండపల్లి ఖిల్లాపై జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ నేపథ్యంతో సాగిన కళాత్మక ప్రదర్శన ప్రేక్షకుల్లో దేశభక్తి స్ఫూర్తిని నింపింది. మన వీర సైనికుల పోరాట పటిమ, దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల త్యాగాలను గుర్తుచేస్తూ సాగిన ప్రదర్శనపై కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈ ప్రదర్శన యోగాంధ్ర విశిష్టతతో పాటు మనకు మనోధైర్యాన్నించిందని పేర్కొన్నారు. మన వీరసైనికుల త్యాగాలను ఎప్పటికీ మరచిపోలేమన్నారు. శిరీష యోగా అకాడమీ, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థుల ప్రదర్శనలు యోగా ఔత్సాహికులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రంగారావు, బి.జానకి, వి.సుబ్బారెడ్డి, ఎస్వీవీ రామ్ ప్రసాద్, బి.తులసి రత్నం, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ డీవీ రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు డి ఎస్ ఎన్ రెడ్డి, వివి ప్రసాద్, పి.రమేష్ సివిఆర్ ప్రసాద్, సిటీ కార్యవర్గ సభ్యులు సీహెచ్ నాగభూషణ, ఎన్జీవో నేతలు వి.శాంతిశ్రీ, మురళి, సరస్వతి, భారతీ ప్రసాద్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ యోగా గురు సత్యనారాయణ, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్యకీర్తన, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డా. ఎన్‌టీఆర్ వైద్యసేవ కోఆర్డినేటర్ డా. జె.సుమన్, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామత్లేహి, డా. రత్నప్రియదర్శిని, ఏపీ ఎన్జీజీవో నేతలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "ఓబీసీల పోరు బాట"పుస్తకావిష్కరణ

- పెద్ద ఎత్తున పాల్గొన్న వివిధ వర్గాల బీసీ ప్రముఖ నేతలు.





**హైదరాబాద్, జూన్ 14 (వార్తాప్రభ) :** పుస్తక రచయిత పి నరహరి పృథ్వీరాజ్ సింగ్ "ఓ.బి. సి.పోరుబాట" ఆవిష్కరణ సభలో ఈటెల రాజేందర్, మహేష్ కుమార్ గౌడ్,డా. శ్రవణ్ కుమార్ తో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం, నాంపల్లి నందమూరి తారక రామారావు ఆడిటోరియం తెలుగు విశ్వవిద్యాలయంలో బీసీల పోరుబాట పుస్తక ఆవిష్కరణ సభ లో పాల్గొనడం జరిగింది. ఐ.ఏ.ఎస్ .అధికారి పరికిపండ్ల నరహరి పృథ్వీరాజ్ బీసీల పోర-ుబాట పుస్తకాన్ని రచించడం జరిగింది. పుస్తక ఆవిష్కరణ తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి అన్ని పార్టీల ముఖ్యంగా బీసీ సామాజిక వర్గాల నాయకులు ఆహ్వానం మేరకు పాల్గొనడం జరిగింది. పెద్దలు ఐఏఎస్ అధికారులు లాయర్లు అభిమానులు బీసీ నాయకులు అందరు పాల్గొని పుస్తకావిష్కరణ చేయడం జరిగింది. మొదటగా స్వాగత ఉపన్యాసంలో బీసీ ప్రముఖులు కృష్ణమూర్తి స్వాగతం పలుకుతూ బీసీలకు రాజ్యాధికారమే ముఖ్యమని ఐకమత్యంగా 2029 లో జరిగే ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి కావటానికి అందరు ఏకం కావాలని అదే ఉద్దేశంతో నరహరి బీసీల పోరుబాట పుస్తకం రచించడం జరిగింది అందుకుగాను అధికారం సాధిద్దామని పోరుబాట లో అందరూ ఏకమై పోరాడుదామని పిలుపునిచ్చారు. పుస్తక రచయిత, ఐఏఎస్ సీనియర్ అధికారి నరహరి మాట్లాడుతూ బీసీ నాయకులు కార్యకర్తలు తప్పక ఈ పుస్తకం చదివి, చదివించాలని బీసీల రాజకీయ సాంఘిక సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం కోసం పోరాటమే ముఖ్యమని బీసీల అందరికీ పిలుపునిచ్చారు ఐఏఎస్ అధికారి చిరంజీవి సుదీ-ర్ఘంగా ప్రసంగించి బీసీలు తమ హక్కుల కోసం పోరాటం చేయాలని కోరారు. ఆ తర్వాత ఉద్యమ నాయకులు పూర్ణచంద్రరావు ప్రసంగించిన తర్వాత నరహరి గారు రాసిన బీసీల పోరుబాట పుస్తక ఆవిష్కరణ జరిగింది. వక్తలు తమ తమ ప్రసంగాల్లో పార్టీలకు కులాలకు అతీతంగా బీసీలందరూ ఏకమవ్వాలని తెలంగాణ రాష్ట్రం సాధించినట్లుగానే మనం బీసీల రాజ్యాధికారం సాధించాలని ఇందుకు అందరు కలిసి రావాలని ప్రతి ఒక్కరు పేర్కొనడం జరిగింది ముఖ్యంగా బీసీ ముఖ్య నాయకులు ఉద్యమకారుడు మహేందర్ యాదవ్ తన సందేశంలో బీసీ లు ఐక్యం కావాలని, పోరు బాట తో అధికారం సాధిద్దామని పిలుపునిస్తూ అధికమత్యమే మన బలం అందరు కలిసి రావాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తన ప్రసంగంలో బీసీ సంఘాలు, బీసీ కులాలు, కులానికి ఎన్ని సంఘాలు ఉన్న అందరూ కలిసి రావాలని మనం ఐకమత్యంతో పోరాటం చేయాలని ఉద్యమ బాటనే మనకు ముఖ్యమని బీసీలందరికి దారి చూపుతున్న మన ఐఏఎస్ అధికారి నరహరి పృథ్వి సింగ్ రాసిన ఓబీసీ పోరుబాట మనకు మార్గదర్శకమని పోరాడి న్యాయమైన మన ఆర్థిక రాజకీయ సామాజిక న్యాయం జరిగే వరకూ పోరాటం చేద్దామన్నారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ ప్రొఫెసర్లు, మేధావులు, అడ్వకేట్, రాజకీయ నాయకులైన బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న, ముదిరాజ్ వనపర్తి జిల్లా గొర్రెల మేకల సహకార సంఘం అధ్యక్షులు మధు యాదవ్, మురళీధర్ దేశ్ పాండే, యాదవ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లక్ష్మీ యాదవ్, బెంగళూరు బీసీ నాయకులు లక్ష్మణ్ యాదవ్, బేరి చంద్రశేఖర్ యాదవ్, అనేక మంది పెద్దలు అభిమానులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది .

# ఘనంగా నందం వివేకవర్ధిని తృతీయ వర్ధంతి





**మచిలీపట్నం,జూన్ 14 (వార్తాప్రభ) :** ప్రముఖ కథ ,నవల రచయిత, విలేఖరి నందం రామారావు సతీమణి తృతీయ వర్ధంతిని 10వ డివిజన్ సుకర్లాబాదు లో ఉన్న స్నేహాలయ వృద్ధాశ్రమంలో కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. మూడు సంవత్సరాల క్రితం నందం వివేకవర్ధిని అనారోగ్యంతో విజయవాడలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ గుండెపోటుతో జూన్ 14, 2022 లో మృతి చెందారు. ప్రతి సంవత్సరం లాగానే శనివారం ఆమె వర్ధంతిని వృద్ధులు, మానసిక వికలాంగులు ,మహిళల మధ్య జరిపి పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. స్నేహాలయంలోని పాస్టర్లు వివేకవర్ధిని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక దైవ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో నందం రామారావుతో పాటు ఆయన కుమారుడు దూరదర్శన్ చీఫ్ కెమెరామెన్ నందం శ్రీనివాస్, కుమారి పద్మవతి తో పాటు పలువురు విలేకరులు బత్తుల రామకృష్ణ, అంబటి శేషుబాబు, షేక్ షరీఫ్, మురాల సుబ్రమణ్యం, కంచర్ల కృష్ణ ప్రసాద్, భట్ట పైడేశ్వరరావు, కాగిత శ్యామ్ కుమార్, సిస్టర్ ప్రశాంతి, సౌమ్య ,అరుణ్ తదితరులు పాల్గొన్నారు. కాగా గతంలో స్నేహాలయం అమెరికన్ హాస్పిటల్ రూపంలో అనేక మందికి వైద్య సేవలు అందించారు. ప్రసూతి డెలివరీలు కూడా నిర్వహించేవారు. ప్రస్తుతం స్నేహాలయం ఆర్థిక ఇబ్బందులతో వైద్య సదుపాయం అందించలేక పోతుంది. అయినా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఆగలేదు . మానసిక వికలాంగులకు ,మహిళలకు, వృద్ధులకు సేవ చేయడమే లక్ష్యంగా వృద్ధులకు ,మానసిక వికలాంగులకు దాదాపు 45 మంది పోషణ చూసుకుంటుంది. ఆ వృద్ధాశ్రమం పరిస్థితి తెలుసుకున్న విలేకరులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా కలెక్టర్ త్వరలో వృద్ధాశ్రమం పర్యవేక్షించి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు.

# అధికారుల మధ్య సమన్వయ లోపం..

● కోడూరు మండల ప్రజలకు తీరని శాపం

● ఆరు చోట్ల పంట కాలువలోకి జారిపోతున్న అవనిగడ్డ-కోడూరు ప్రధాన రహదారి..



**కోడూరు, జూన్ 14 (వార్తాప్రభ) :** ఆర్ అండ్ బి, ఇరిగేషన్ అధికారుల మధ్య సమన్వయ లోపం కోడూరు మండల ప్రజలకు తీరని శాపంలా మారింది. గత ఐదు సంవత్సరాలుగా కోడూరు-అవనిగడ్డ ప్రధాన రహదారిపై ప్రయాణించడానికి మండల ప్రజలు ఎంత ఇబ్బందులు పడ్డారో విధితమే రోడ్డు నిర్మాణం చేపట్టాక మండల ప్రజల ఇబ్బందులు తొలిగాయని ఆనందపడుతున్న సమయంలోనే ఆ ఆనందం ఆవిరయ్యే విధంగా అవనిగడ్డ-కోడూరు రహదారి కృష్ణాపురం-కోడూరు మధ్య జయపురం-కొత్తపాలెం గ్రామాల మధ్య ఆరు చోట్ల రహదారి ప్రక్కనే ఉన్న పంట కాలవలోకి జారిపోవడం. ఈ విషయంపై ఆర్ అండ్ బి-ఇరిగేషన్ అధికారులు మాకు సంబంధం లేదన్నట్లు వ్యవహరించడంతో మండల ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి రోడ్డు ఒకసారి నిర్మాణం చేపట్టిన తర్వాత మరల రోడ్డు నిర్మాణం చెయ్యాలి అంటే ఐదు నుంచి ఏడు సంవత్సరాల పాటు వ్యవధి ఉంటుందని తెలిసి కూడా..? రోడ్డు నిర్మాణం చేపట్టేటప్పుడు రోడ్డు కొంతకాలం పాటైనా పధిలంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులకు లేదా..? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వెంటనే రోడ్డు జారిపోతున్న ప్రదేశంలో రివైట్మెంట్ వాల్ నిర్మాణం చేపట్టాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుచున్నారు.

# రెండు టిప్పర్లు ఇసుక స్వాధీనం - ఎస్ ఐ రామకృష్ణ



**విస్సన్నపేట,జూన్ 14 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో అక్రమంగా రవాణా చేస్తున్న రెండు టిప్పర్ల ఇసుకను ఎస్ ఐ రామకృష్ణ స్వాధీనపరుచుకున్నారు. వాల్టా యాక్ట్ కేసు నమోదు చేసినట్లుగా ఆయన మీడియాకు తెలియజేశారు.

# ఆరోగ్య సమస్యలకు యోగ ఒక ఔషధం



**కంకిపాడు,జూన్ 14 (వార్తాప్రభ) :** ఆరోగ్య సమస్యలును తొలగించడంలో యోగా ఒక ఔషధంగా పనిచేస్తుందని మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నే ధనయ్య అన్నారు. మండలంలోని ఉప్పలూరు గ్రామంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో యోగాంధ్ర మహోత్సవాలలో భాగంగా శనివారం కంకిపాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ ధనయ్య ఆధ్వర్యంలో ఫ్రీ ఈవెంట్ యోగ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా పంచాయితీ, సచివాలయం, సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు,కూటమి ప్రతినిధులు మధుసూదన రావు, ప్రసాద్, తెన్నేరు పాఠశాల పిడి సాయి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన వైసిపి నేత తన్నీరు





**పెనుగంచిప్రోలు,జూన్ 14 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం, లోని నవాబుపేట గ్రామం లో ఆర్.సి.యం చర్చ్ నందు దివ్వెల వెంకటేశ్వర్లు-రాణి గార్ల కుమారుడు అశోక్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ తన్నీరు నాగేశ్వర రావు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గింజుపల్లి శ్రీనివాసరావు, కరిసే ఇజ్రాయిల్, మన్నే అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధి కోసం.. కూటమి సర్కార్ అహర్నిశలు శ్రమిస్తోంది

● చంద్రబాబు,పవన్ చిత్రపటాలకు క్షీరభిషేకం



**కోడూరు,జూన్ 14 (వార్తాప్రభ) :** విద్య కోసం.. విద్యాభివృద్ధి కోసం.. కూటమి సర్కార్ అహర్నిశలు శ్రమిస్తోందని కోడూరు మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు. విద్యకు తొలి ప్రాధాన్యత ఇస్తూ చిన్నారుల చదువు కోసం 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేసిన సందర్భంగా శనివారం కోడూరు మండల పరిధిలోని హరిపురం, జరుగు వానిపాలెం గ్రామాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు చిన్నారులు, తల్లిదండ్రుల క్షీరాభిషేకం చేశారు.కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వైసీపీ హయాంలో అమ్మఒడి పేరుతో ఒక్క విద్యార్థికి మాత్రమే జమచేస్తే.. కూటమి సర్కార్ మాత్రం కుటుంబంలో ఎంతమంది ఉంటే అందరికీ రూ.13వేల చొప్పున జమ చేసిందని. దీంతో ఆ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున చిన్నారుల తల్లిదండ్రులు చిన్నారులు, స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

# యల్.బి.ఆర్.సి.ఈ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





**మైలవరం,జూన్ 14 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యాకమా నికి ప్రొఫెసర్ కె.వి.రమణ ,రెక్టార్ జె ఎన్ టి యు కాకినాడ ముఖ్య అతిథిగా వ్యవహరించారు. సుప్రియ దేవిదుత్త , గ్లోబల్ డెలివరీ లీడర్ అండ్ AI ప్రాక్టీస్ లీడర్, IBM , బెంగుళూర్ వారు గౌరవ అతిథి గా వ్యవహరించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కె.వి.రమణ గ్రాడ్యుయేషన్ డేను ప్రారంభించి, తన అధ్యక్ష ప్రసంగంలో గ్రాడ్యుయేట్‌లను అభినందించారు.లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యలో ఉన్నత ప్రమాణాలను కొనసాగిస్తోందని, యువ గ్రాడ్యుయేట్‌లను సమాజానికి రూపొందించడంలో సహాయపడుతుందని తెలిపారు.ఏ కోర్స్ చదివిన దానిలో జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని , కృషి, పట్టుదలతో ఆయా రంగాలలో అభివృద్ధి చెందా లని ఆకాంక్షించారు.విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక వెలికి తీయడం కోసం కృషి చేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను కళాశాల ప్రిన్సిపాల్ ను అభినందించారు.గౌరవ అతిథి సుప్రియ దేవిదుత్త ప్రసంగిస్తూ AI సమాజంలోని అన్ని ఉద్యోగ మార్కెట్‌లను ఆక్రమించుకుంటు న్నందున, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలనీ, మీరు ఏ శాఖ లేదా సాంకేతికతను అనుసరిస్తున్నారో దానితో సంబంధం లేకుండా AI తో మీ ప్రయాణాన్ని ప్రారంభించాలని మరియు వ్యవస్థాపకత, వ్యాపారం మరియు సాంకేతిక ఆవిష్కరణలను అనుసరించమని ఆయన ప్రోత్సహించారు.కళాశాల చైర్మన్ లకిరెడ్డి ప్రసాద్ రెడ్డి ప్రసంగిస్తూ గ్రాడ్యుయేట్‌లను దేశానికి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి, అంకితభావంతో అభ్యసనం నిరంతర ప్రక్రియ అని సూచించారు. విలువలతో కూడిన విద్య ద్వారానే సమాజానికి మేలు జరుగుతుందని తెలిపారు.కళాశాల కో ఫౌండర్ మరియు హానరరీ చైర్మన్ లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డి ఆన్ లైన్ లో మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థిని , విద్యార్థులను అభినందిస్తూ ఆయా రంగాలలో లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు. కళాశాల ప్రెసిడెంట్ శ్రీ జి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఈ వేడుకలో ఆర్టిఫిషయల్ ఇంటిలిజెన్స్ అండ్ డేటా సైన్స్, ఏరోస్పేస్ , సివిల్ ఇంజనీరింగ్ ,కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ వంటి వివిధ శాఖలకు చెందిన 847 మంది విద్యార్థులు పట్టాలు అందుకున్నారని తెలిపారు.వీరిలో 9 మందికి గోల్డ్ మెడల్స్ ను, 10 మంది కి సిల్వర్ మెడల్స్ ను మరియు కళాశాల టాపర్ అనుమోలు అమృత , ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థిని లకిరెడ్డి బాలిరెడ్డి గోల్డ్ మెడల్ మరియు 25000 నగదు బహుమతిని జె.యన్ .టి.యు రెక్టార్ ప్రొఫెసర్ కె.వి.రమణ చేతుల మీదుగా బహుకరిం చారని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలను (విద్యార్థులను) ప్రొఫెషనల్‌గా తీర్చిదిద్దడంలో కృషి చేసినందుకు అధ్యాపకులకు మరియు యాజమాన్యానికి సంతోషకరమైన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు గ్రాడ్యుయేషన్ డేను ముగించినట్లు కృతజ్ఞతలు తెలుపుతూ జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి గారు , డీన్స్, ట్రస్ట్ బోర్డు మెంబర్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188